


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 19-12-2019 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 87 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## పోర్టుల నిర్మాణంపై ప్రణాళికలు

# సిద్ధం చేయండి

- దుగ్గజరాజపట్నం, రామాయపట్నం, మచిలీపట్నం, నక్కపల్లి, కళింగపట్నం, భావనపాడులు ముందుగా సిద్ధంకావాలి
- కేంద్ర నిధులు తెచ్చుకునేలా చర్యలు
- పరిశ్రమల శాఖ అధికారులతో సీఎం జగన్ సమీక్ష



అమరావతి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం తన క్యాంపు కార్యాలయంలో పరిశ్రమల శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ఉన్న పోర్టులు, కొత్త పోర్టుల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలపై ఈ సమావేశంలో సీఎం జగన్ సమీక్షించారు. దుగ్గజరాజపట్నం, రామాయపట్నం, మచిలీపట్నం, నక్కపల్లి, కళింగపట్నం, భావనపాడు పోర్టుల నిర్మాణంపై ప్రణాళికల తయారు చేయాలని సీఎం వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. మొదటి దఫాలో భావనపాడు, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టుల నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని, మచిలీపట్నం పోర్టును వీలైనంత వేగంగా కట్టడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం ఆదేశాలు ఇచ్చారు. ఈ పోర్టుకు ఇప్పటికే భూమి అందుబాటులో ఉందని, ఇక, మిగిలిన పోర్టులకు అవసరమైన భూమిని వెంటనే సేకరించుకోవాలని సూచించారు. వచ్చే జూన్ నాటికి మచిలీపట్నం పోర్టుకు, రామాయపట్నం పోర్టుకు ఫైనాన్షియల్ క్లోజర్ ప్రక్రియలను పూర్తిచేస్తామని అధికారులు సీఎంకు తెలిపారు. వచ్చే మే-జూన్ నాటికి ఈ రెండు పోర్టులకూ శంకుస్థాపన చేయాలన్నారు. విభజన చట్టం ప్రకారం పోర్టును నిర్మించి ఇస్తానని కేంద్రం చెప్పిందని, ఆ మేరకు నిధులను కేంద్రం నుంచి తెచ్చుకునేలా చర్యలు చేపట్టాలని వివరించారు. ఈ సందర్భంగా అధికారులతో జరిగిన చర్చలో ప్రభుత్వ ప్రాధాన్యతలను సీఎం వైఎస్ జగన్ తరువాయి 2లో..

# విశాఖపట్నం వన్డే మనదే




వార్త 8వ పేజీలో..

## చైనా.. అమెరికాలను ఆదర్శంగా తీసుకోండి



### దక్షిణాఫ్రికాకు.. ఏపీకి పోలికా!?

### టీడీపీ విశాఖ నేత భరత్

విశాఖ సిటీ: ఏపీలో మూడు రాజధానుల ప్రకటన రాజకీయంగా కాక పుట్టిస్తోంది. అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఇటు అమరావతిలో రైతులు స్వచ్ఛందంగా రోడ్లపైకి వచ్చి నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ విశాఖ నేత భరత్.. రాజధానుల ప్రకటనపై తన అభిప్రాయాన్ని వెల్లడించారు. అమరావతిలో తనకు 500 ఎకరాలున్నాయన్న ఆరోపణలను మరోసారి ఖండించారు. దీనిపై గతంలో తాను సవాల్ చేసినా.. ఎలాంటి సమాధానం రాలేదన్నారు. ఆ 500 ఎకరాలకు... తాము ఒక రూపాయి కట్టుంటే.. ఫ్రీగా తరువాయి 2లో..

## 'మూడు రాజధానులపై సర్వత్రా హర్షం'

అనంతపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్‌లో మూడు రాజధానుల ఏర్పాటు చేస్తామన్న ప్రకటనపై సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా, రాజధానుల ప్రకటనను వ్యతిరేకిస్తున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల దిష్టిబొమ్మను శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు బుధవారం దగ్ధం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మూడు రాజధానులను ఏర్పాటుపై సీఎం జగన్ ప్రకటనను హర్షిస్తూ.. విశ్వవిద్యాలయంలో సీఎం జగన్ చిత్రపటానికి వైఎస్సార్ విద్యార్థి విభాగం నాయకులు పాలాభిషేకం చేశారు. అదే విధంగా రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు చేయాలని.. టీడీపీ ప్రభుత్వాన్ని కోరినా పట్టించుకోలేదని అనంతపురం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గురుప్రసాద్ తరువాయి 2లో..

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా వికేంద్రీకరణను సమర్థిస్తున్నాం

**బీజేపీ అధికార ప్రతినిధి, యంపీ జీవీఎల్ నరసింహారావు**

న్యూఢిల్లీ: ఒకేచోట రాజధాని నిర్మాణంతో ఆర్థికాభివృద్ధి జరగదని బీజేపీ అధికార ప్రతినిధి, ఎంపీ జీవీఎల్ నరసింహారావు అన్నారు. రాజధాని అంశం రాష్ట్ర పరిధిలోని అంశమని.. అభివృద్ధి వికేంద్రీకరణ నిర్ణయాన్ని తాము సమర్థిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు నష్టం జరగకుండా చూసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి తరువాయి 2లో..

## కడప స్టీల్‌ప్లాంట్‌కు ఐరన్‌ఓర్ సరఫరాపై ఒప్పందం

### ఈ ఒప్పందం చారిత్రాత్మకం .. సీఎం జగన్




తాడేపల్లి: మరో చారిత్రాత్మక ఒప్పందానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందడుగు వేసింది. కడప స్టీల్ ప్లాంట్‌కు ఐరన్ ఓర్ సరఫరాపై ఎన్ఎండీసీ, రాష్ట్ర ప్రభుత్వం మధ్య అవగాహన ఒప్పందం కుదరింది. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సమక్షంలో అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఎన్ఎండీసీ డైరెక్టర్ (కమర్షియల్) అలోక్ కుమార్ మెహతా, ఏపీ హైగ్రేడ్ స్టీల్ లిమిటెడ్ తరువాయి 2లో..

## క్రూరత్వానికి పరాకాష్ట .. 9 హత్యాచారాలు

**దిశ నిందితుల వాంగ్మూలంలో వెల్లడైన నిజానిజాలు**

**డీఎన్ఏ రిపోర్టులను పరిశీలిస్తున్న పోలీసులు**



హైదరాబాద్: దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిశ అత్యాచార, హత్య కేసు దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. దిశ హత్య కంటే ముందే నలుగురు నిందితులు మరో 9మంది మహిళలపై హత్యాచారం జరిపి, హత్య చేసినట్టుగా పోలీసుల విచారణ తేలింది. ఎన్‌కౌంటర్‌కు ముందు నిందితుల వాంగ్మూలంలో ఈ కీలక విషయాలు బయటపడ్డాయి. ప్రధాన సూత్రధారి ఆరిఫ్ అలీ 6 హత్యలు.. తరువాయి 2లో..




## ఉత్తరాంధ్ర ప్రజల తరఫున స్వాగతిస్తున్నా

- సీఎం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తే ప్రజలు హర్షించరు
- రాజ్యాంగ సంస్థల వికేంద్రీకరణ చాలా అవసరం
- టీడీపీ నేతలు బానిస బతుకులు బతకొద్దు
- వైఎస్సార్‌సీపీ నేత దాడి వీరభద్రరావు



విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగమై మూడు రాజధానుల ఏర్పాటును ఉత్తరాంధ్ర ప్రజలు ఆహ్వానిస్తున్నారని వైఎస్సార్‌సీపీ నేత దాడి వీరభద్రరావు తెలియజేశారు. బుధవారం విశాఖలోని స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వీరభద్రరావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాల టీడీపీ నేతలు బానిస బతుకులు బతకొద్దని ఆయన వ్యాఖ్యానించారు. ఏపీ రాజధానిపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం అసెంబ్లీ కీలక ప్రకటన చేసిన విషయం తెలిసిందే. విశాఖలో సెక్రటేరియట్‌ను ఏర్పాటు చేయాలన్న సీఎం నిర్ణయాన్ని అంతా స్వాగతించాలని కోరారు. రాజకీయ అవకాశం కోసం టీడీపీ నేతలు చంద్రబాబు దగ్గర తానా అంటే తందానా అనకండిని అన్నారు. ఉత్తరాంధ్ర చాలా కాలం నుండి వెనుకబడి పోయిందని, వ్యవస్థల వికేంద్రీకరణ సాహసోపేతమైన నిర్ణయమని అభినందించారు. 'దేశంలో ఎక్కడా తరువాయి 2లో..

## నిర్భయ దోషుల ఉరిశిక్ష విచారణ వాయిదా

- దోషికి సమీక్ష కోరే హక్కు లేదు
- త్రిసభ్య ధర్మాసనం



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నిర్భయ దోషులకు ఉరిశిక్షపై విచారణ వాయిదా పడింది. కేసు తదుపరి విచారణను ఢిల్లీ పాటియాల హౌస్ కోర్టు జనవరి 7వ తేదీకి వాయిదా వేసింది. కాగా నిర్భయ అత్యాచారం, హత్య కేసులో దోషి అక్షయ్ కుమార్ సింగ్ తనకు విధించిన మరణ శిక్షపై వేసిన రివ్యూ పిటిష న్ను సుప్రీంకోర్టు బుధవారం ఉదయం కొట్టివేసిన విషయం తెలిసిందే. నిర్భయ దోషులకు ఉరిశిక్ష సరైందేనని ఉన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. దోషికి సమీక్ష కోరే హక్కు లేదని త్రిసభ్య ధర్మాసనం పేర్కొంది. రాష్ట్రపతి వద్ద క్షమాభిక్ష పిటిషన్‌కు దోషుల తరఫు న్యాయవాది మూడు వారాల గడువు కోరినా... క్షమాభిక్షకు వారం రోజులు చాలని తెలిపింది. మరోవైపు 14 రోజుల్లోగా దోషులకు ఉరిశిక్ష అమలు చేయాలని నిర్భయ తల్లిదండ్రులు తరువాయి 2లో..

# ముఖ్యమంత్రి జగన్ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రజలు అందరూ స్వాగతిస్తున్నారు



విశాఖ సిటీ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం వల్ల రాష్ట్ర చరిత్రలో ఒక సువర్ధ్యాయం మొదలైందని ఆంధ్ర ప్రదేశ్ మత్స్యకార యువజన సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు వాసుపల్లి జానకిరామ్ అన్నారు. ముఖ్యమంత్రి గారు తీసుకున్న ఈ నిర్ణయం వలన వెనుకబడిన ఉత్తరాంధ్ర రాయలసీమ ప్రాంతాలు సమగ్ర అభివృద్ధి చెందడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాజధాని ప్రకటించడానికి ముందు చంద్రబాబు నాయుడు అతని బినామీలతో విజయవాడ చుట్టుపక్కల భూములన్నీ కొనిపించి ఆ తర్వాత అమరావతి ని రాజధానిగా ప్రకటించి రియల్ ఎస్టేట్ మాఫియా చేసి ప్రజా ధనాన్ని కొల్లగొట్టాడు, ప్రకటించిన రాజధానిని కూడా ఏ విధమైన ప్రణాళిక లేకుండా కేవలం మ్యాపులు, డ్రాయింగులు కు మాత్రమే పరిమితం చేసి అన్ని తాత్కాలిక నాసిరకం భవనాలు నిర్మించి అతని సొంత ఎల్లో మీడియా ద్వారా, రాష్ట్రమంతా బ్రహ్మాండమైన అభివృద్ధి చెంది పోతుందని ఒక విష ప్రచారం చేసి ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేశారని ఈ సందర్భంగా తెలిపారు. పర్యాటకంగా పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన వలసిన విశాఖ నగరం చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాల వలన అభివృద్ధికి ఆమడ దూరం లో ఉండి పోయిందని అన్నారు. శాసనసభలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ప్రకటన తర్వాత రాష్ట్ర ప్రజలందరి లో రాష్ట్ర అభివృద్ధిపై నమ్మకాలు పెరిగాయని, ఉత్తరాంధ్ర వలసలు తగ్గి వలస వెళ్లిన ప్రజలందరూ కూడా స్వగ్రామానికి తిరిగి వచ్చే సమయం ఉందని, విశాఖపట్నం విజయనగరం జిల్లాలు, హైదరాబాద్ సికింద్రాబాద్ మాదిరిగా జంట నగరాలుగా అభివృద్ధి చెందే అవకాశం ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం వల్ల ఏర్పడిందని జానకిరామ్ అన్నారు. అభివృద్ధిని ఒకేచోట కేంద్రీకరించిన గత పాలకుల తప్పిదాలను ముఖ్యమంత్రి గారు సరి చేస్తూ తీసుకున్న రాష్ట్ర రాజధాని వికేంద్రీకరణ నిర్ణయం, రాష్ట్ర ప్రజలందరి స్వాగతిస్తున్నారని, కర్నూలులో జ్యుడీషియల్ క్యాపిటల్, అమరావతి లో లెజిస్లేటివ్ క్యాపిటల్, విశాఖపట్నంలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ ఏర్పాటు చేయడాన్ని అన్ని పార్టీలకు చెందిన నాయకులు, మేధావులు సైతం స్వాగతిస్తున్నారని తెలిపారు. పరిపాలనా రాజధానిగా విశాఖపట్నం ఏర్పాటు చేయడం వల్ల పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని, దానితో పాటుగా ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీలు, మల్టీ నేషనల్ కంపెనీలు విశాఖపట్నం లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని దాని ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉండి, ఉత్తరాంధ్ర నుంచి వలసలు తగ్గుతాయని తెలియజేస్తూ, ఈ సందర్భంగా సాహసోపేత నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి జానకిరామ్ ధన్యవాదాలు తెలియజేశారు.



పోర్ట్ అండ్ సిహెచ్ది శ్రామిక యూనియన్(వైయస్ఆర్టియుసి) అధ్యక్షుడు డి.యన్.రెడ్డి, ఉపాధ్యక్షుడు గోవింద్ పట్నాయక్, జనరల్ సెక్రటరీ అల్లు నొవల్ కుమార్ యూనియన్ స్థాపించిన సంధర్భంగా వైయస్ఆర్సిపి విశాఖ జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ గారిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన వీరికి అభినందనలు తెలుపుతూ, పోర్ట్ లో శ్రామికుల సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేయలని, మన పార్టీ పరంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని యూనియన్ నాయకుల కు మాట ఇచ్చారు.

## మానసిక రోగులకు కేడిపేట ఎస్సై సేవా కార్యక్రమం



గొలుగొండ : కేడిపేట ఎస్సై సిహెచ్.భీమరాజు బుధవారం కేడిపేటలో రోడ్లపై తిరుగుతున్న మానసిక రోగులకు సేవ కార్యక్రమాలు నిర్వహించారు. వారు పరిశుభ్రంగా, ఆరోగ్యంగా ఉండాలనే కృత నిశ్చయంతో వారికి తల కటింగ్ చేయించి పరిశుభ్రంగా స్నానం చేయించి కొత్త బట్టలను ధరించారు. కేడిపేట పోలీస్స్టేషన్ ప్రారంభించి 30 సంవత్సరాల కాలంలో ఇటువంటి మనస్సున్న ఎస్సైను తాము చూడలేదని కేడిపేట గ్రామస్థులు ఎస్సైను అభినందనలు తెలియజేశారు.

# అక్రిడిటేషన్ జీవో 142ను సవరించాలి

- నినదించిన పాత్రికేయ గళం
- ఛలో విశాఖ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చిన ఉత్తరాంధ్ర జిల్లాల జర్నలిస్టులు
- నగరంలో భారీ ర్యాలీ



విశాఖపట్నం : లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్, స్థానిక పత్రికల నిర్వాహకుల ఆధ్వర్యంలో పలు జర్నలిస్టు సంఘాల సంఘీభావంతో ప్రెస్ అక్రిడిటేషన్ జీవో 142ను సవరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం నిర్వహించిన ఛలో విశాఖ కార్యక్రమం విజయవంతమైంది. ఉత్తరాంధ్ర జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన జర్నలిస్టులు నగరంలోని సరస్వతి పార్కు నుంచి ప్రారంభమై జగదాంబ జంక్షన్, కేజీహెచ్ మీదగా జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి కార్యాలయం వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జీవో 142ను సవరించాలని, చిన్న, మధ్యతరహా పత్రికల గొంతు నొక్కొద్దని నినాదాలు చేశారు. ఉత్తరాంధ్ర జల్లాల నుంచి తరలివచ్చిన పలువురు జర్నలిస్టులు, జర్నలిస్టు సంఘాల నాయకులు సమాచారశాఖ తీరును నిరసించారు. ఈ సందర్భంగా లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. సత్యనారాయణ మాట్లాడుతూ ప్రెస్ అక్రిడిటేషన్ల జారీకి సంబంధించి ప్రభుత్వం అనేక నిబంధనలతో 142 జీవోను తీసుకొచ్చిందని అన్నారు. ఈ నిబంధనల కారణంగా అనేక సంవత్సరాలుగా మీడియాలో పని చేస్తున్న సీనియర్ పాత్రికేయులు అక్రిడిటేషన్లను కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ముఖ్యంగా చిన్న, మధ్యతరహా పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఈ జీవో శరాఘాతంగా మారిందని చెప్పారు. పభుత్వం తీసుకొచ్చిన జీవో కారణంగా స్థానిక పత్రికల మనుగడ కష్టతరంగా మారనుందని, తద్వారా మీడియాలో ఉపాధి పొందుతున్న వారు వృత్తికి దూరమయ్యే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. గత టీడీపీ ప్రభుత్వం జర్నలిస్టుల అక్రిడిటేషన్లను తగ్గించేందుకు ముసాయిదా జీవోను రూపొందించిందని, నేటి ప్రభుత్వం అదే ముసాయిదాను 142 జీవోగా తీసుకొచ్చిందని పేర్కొన్నారు.

కార్యదర్శి దవిళేశ్వరపు రవికుమార్ మాట్లాడుతూ జీవో 142లో పేర్కొన్న జీఎస్టీ నిబంధనను చిన్న పత్రికలకు మినహాయించాలని డిమాండ్ చేశారు. నాలుగు పేజీలు కలిగిన స్మాల్ కేటగిరి దినపత్రికలకు ప్రచురణ కేంద్రంలో నాలుగు, అదే జిల్లాలో నియోజకవర్గాల వారీగా ఒక్కొక్కటి, ఇతర జిల్లాల్లో మూడు చొప్పు అక్రిడిటేషన్లు ఇవ్వాలని కోరారు. అదే విధంగా ఎనిమిది పేజీలు కలిగిన దిన పత్రికలకు ప్రచురణ కేంద్రలో ఆరు, నియోజకవర్గాల వారీగా ఒక్కొక్కటి, ఇతర జిల్లాల్లో అయిదు చొప్పున అక్రిడిటేషన్లు ఇవ్వాలని కోరారు. ఎంపేనల్మెంట్ లేకపోయినా దిన పత్రికలకు ప్రచురణ కేంద్రంలో మూడు, నియోజకవర్గాల వారీగా ఒక్కొక్కటి అక్రడిటేషన్లు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పీరియాడికల్స్కు 50 శాతం పేజీలను తగ్గించాలని కోరారు. టాబ్లాయిడ్ను కూడా పరిగణలోకి తీసుకోవాలని కోరారు.

ఏపీయూడబ్ల్యూజే విశాఖ రూరల్ అధ్యక్షుడు స్వామి, నగర కార్యదర్శి చంద్రమోహన్, ప్రతినిధి చంద్రరావు వీజేఎఫ్ కార్యవర్గ సభ్యురాలు వరలక్ష్మిలు మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లతో పాటు ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, జర్నలిస్టుల విషయంలో మాత్రం సానుకూలంగా వ్యవహరించడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాద బీమా పథకాన్ని కూడా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక పత్రికలన్నింటికీ సమాచార శాఖ ప్రకటనలను విడుదల చేసి తోడ్పాటనందించాలని కోరారు. సమాచార శాఖ కార్యాలయం ముందు కొద్ది సేపు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సమాచార శాఖ కమిషనర్కు పంపించే నిమిత్తం డిప్యూటీ డైరెక్టర్ మణిరామ్కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎల్ఎన్ఏ ప్రతినిధులు బి. నారాయణరావు, బాలు, గణేష్, గిరి, అబ్బాస్, చక్రవర్తి, కుమార్, పరుశరామ్, కొణతాల మోహనరావు, సురేష్, యోగేశ్వరరావు, ఏ.వి. రమణ, అశోక్, ఏపీడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షులు పి. నారాయణ్, ఆంధ్రప్రదేశ్ స్మాల్ అండ్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిట్టల శ్రీనివాస్, స్మాల్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బంగారు అశోక్కుమార్, క్రైం రిపోర్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎమ్మెఎస్ఆర్కే ప్రసాద్, అవర్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, జాప్ తదితర జర్నలిస్టు సంఘాలు సంఘీభావం తెలిపాయి.




మొదటి పేజీ తరువాయి

## చైనా.. అమెరికాలనూ ఆదర్శంగా తీసుకోండి

ఇచ్చేస్తామన్నా అవతలి నుంచి ఎవరూ ముందుకు రాలేదన్నారు. అవన్నీ ప్రభుత్వం పేరుమీదే ఉన్నాయన్నారు. ఇన్ సైడర్ ట్రేడింగ్ అంటూ అనవసర రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. ఆ ప్రాజెక్టుని ఇప్పుడు క్యాన్సిల్ చేశారని.. ఏదో లబ్ధి పొందానని అన్నారని.. అదేంటో చెప్పాలని డిమాండ్ చేశారు. అక్కడేదో కుంభకోణం జరిగినట్టు ప్రచారం చేశారని.. బురదజల్లేందుకు ప్రయత్నించారని వ్యాఖ్యానించారు.

దక్షిణాఫ్రికాలో మూడు రాజధానులపై..

ఏ ఉద్దేశంతో అన్నారో తెలియదు. ఐడియా బాగుంటుందంటున్నారు. ఇంకా పూర్తిగా దానిపై నివేదిక రావల్సి ఉంది. దక్షిణాఫ్రికా దేశానికి.. రాష్ట్రానికి పోలిక సరికాదు. ఒకసారి దక్షిణాఫ్రికా విషయానికొస్తే.. నాలుగు బ్రిటీష్ కాలనీలతో కలిపి దక్షిణాఫ్రికా ఏర్పాటు చేశారు. అక్కడ కాలనీల వాళ్లు తమకేంటని ప్రశ్నిస్తే.. మూడు రాజధానులు ఏర్పాటు చేశారు. రాజకీయ అవసరంగా అక్కడ మూడు చోట్ల రాజధానులు ఏర్పాటు చేశారు. అంతేకాని ఆర్థికంగా ఆలోచించి కాదు. ఒకరిని ఆదర్శంగా తీసుకోవాలంటే చైనా, అమెరికాలను కూడా చూడాలి కదా.. దక్షిణాఫ్రికానే ఎందుకు? అక్కడ అభివృద్ధిపై మాట్లాడాలి కదా.!

విశాఖ బాగుపడితే..

గత టీడీపీ హయాంలోనే విశాఖను ఆర్థిక రాజధానిగా ప్రకటించాం. ఆ విధంగా అభివృద్ధికి ఏర్పాట్లు చేశాం. హుదుద్ తర్వాత అక్కడ ఎలాంటి కార్యక్రమాలు చేపట్టామో జనానికి తెలుసు. విశాఖ పెద్ద సిటీ.. నగరం బాగుపడితే.. నా కంటే ఆనందించే వాళ్లు ఎవరుంటారు? రాజకీయంతో ముడిపెడితే బాగోదు. పార్టీ అడిగేది.. 35 వేల ఎకరాలు ల్యాండ్ పూల్ చేశాం. రైతులు స్వచ్ఛందంగా వచ్చారు. చాలా మంది భూములు కొన్నారు. పెట్టుబడులకు ఎంతో మంది ముందుకు వచ్చారు. వారి పరిస్థితి ఏంటని.. దీనిపైనే చర్చకు పట్టుబడుతున్నామని విశాఖ టీడీపీ విశాఖ నేత భరత్ పేర్కొన్నారు.

## పోర్టుల నిర్మాణంపై ప్రణాళికలు సిద్దం చేయండి

వివరించారు. ఎవరైనా మీ ప్రాధాన్యతలు ఏంటని అడిగితే నా తొలి ప్రాధాన్యత నవరత్నాలు, నాడు-నేడు కార్యక్రమం అని చెప్తా. ఆ తర్వాత ఇళ్ల నిర్మాణం.. ప్రతి ఏటా ఆరు లక్షల ఇళ్లు నిర్మించడం రెండో ప్రాధాన్యత అంశం. రాయలసీమ ప్రాజెక్టులకు జలాలు వెళ్తున్న కాల్వల విస్తరణ చేపట్టడం మూడో ప్రాధాన్యత అంశం అని సీఎం తెలిపారు. పోలవరం ఎడమ కాలువకు సంబంధించిన ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు చేపట్టడం, పోలవరం నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్ అక్కడనుంచి బనకచర్లకు గోదావరి జలాలు తరలించడం, ప్రతి జిల్లాకు తాగునీటిని అందించాలన్న వాటర్ గ్రిడ్ చేపట్టడం.. ఇవి తన ఇతర వరుస ప్రాధాన్యత అంశాలని, ఈ కార్యక్రమాల వల్ల అత్యధిక ప్రజలు ఆధారపడ్డ వ్యవసారంగంలో స్థిరత్వం ఉంటుందని, అలాగే కరవు ప్రాంతాలకు ఊరట లభిస్తుందని వివరించారు.

## కడప స్టీల్ప్లాంట్కు ఐరన్ఓర్ సరఫరాపై ఒప్పందం

సీఎండీ పీ. మధుసూదన్ పత్రాలపై సంతకాలు చేశారు. అనంతరం దీనిపై సీఎం సంతోషం వ్యక్తం చేశారు. ఎన్ఎండీసీతో ఒప్పందం చరిత్రాత్మకం అన్నారు. కాగా తాజా అంగీకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రజల కల సాకారం కానుంది. కడప స్టీల్ ప్లాంట్కు సీఎం జగన్ త్వరలోనే శంకుస్థాపన చేయనున్నారు. దీని కోసం ఇప్పటికే అధికారులు ఏర్పాటు ముమ్మరం చేసినట్లు సమాచారం.

## 'మూడు రాజధానులపై సర్వత్రా హర్షం'

అన్నారు. వైఎస్ జగన్ నిర్ణయం వల్ల రాయలసీమ అభివ ృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. జ్యుడీషియల్ క్యాపిటల్ ఏర్పాటు చేస్తానన్న సీఎం జగన్కు ఆయన ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. అనంతపురం జిల్లా కోర్టు ఆవరణలో అధ్యక్షుడు గురుప్రసాద్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అనంపురం జిల్లా రిటైర్డ్ జడ్జి క ృష్ణప్ప మాట్లాడుతూ.. వైఎస్ జగన్ విజన్ ఉన్న నాయకుడని.. రాయలసీమలో జ్యుడీషియల్ క్యాపిటల్ ఏర్పాటు చేయటం హర్షణీయం అన్నారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు ఆలూరు రామిరెడ్డి మాట్లాడుతూ.. ఏపీలో మూడు రాజధానులు ఏర్పాటు వల్ల అన్ని జిల్లాలు అభివ ృద్ధి చెందుతామని.. రాయలసీమలో జ్యుడీషియల్ క్యాపిటల్ ఏర్పాటు వల్ల శ్రీభాగ్ ఒప్పందాన్ని సీఎం వైఎస్ జగన్ అమలు చేసినట్లు అవుతుందని అన్నారు. విశాఖపట్నంను ఎక్జిక్యూటివ్ క్యాపిటల్గా సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రకటించడంపై స్థానిక మద్దిలపాలెం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర కార్యాలయంలో పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ నగర అధ్యక్షుడు వంశీక ృష్ణ ఆధ్వర్యంలోసీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావుతో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు దాడి సత్యనారాయణ, రవిరెడ్డి, బోని శివరామక ృష్ణ, స్వర్ణ, అరుణ శ్రీ పాల్గొన్నారు.

## నిర్భయ దోషుల ఉరిశిక్ష విచారణ వాయిదా

కోరారు. సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయం పై నిర్భయ తల్లి ఆశాదేవి అభ్యంతరం వ్యక్తం చేశారు. కేసు విచారణ వాయిదా వేసిన తర్వాత స్థానిక మీడియాతో మాట్లాడుతూ.. పరిష్కారం కోసం దోషులకు సమయం కేటాయించి కోర్టు ఒకవైపు నుంచి మాత్రమే చూస్తుందని ఆమె మీడియాకు తెలిపారు. తదుపరి విచారణ తర్వాత కూడా తీర్పు వస్తుందని మాకు నమ్మకం లేదంటూ స్పందించారు.

## ఉత్తరాంధ్ర ప్రజల తరఫున స్వాగతిస్తున్నా

మూడు చోట్ల వికేంద్రీకరణ లేదు. ఇదొక ప్రతిష్టాత్మక నిర్ణయం. సీఎం ఎక్కడ నుండి పరిపాలన చేస్తారు అని చంద్రబాబు అనటం సిగ్గుచేటు. వైఎస్ జగన్ విశాఖ నుండే పరిపాలన చేస్తారన్నది స్పష్టం. సీఎం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తే ప్రజలు చంద్రబాబును హర్షించరు. సీఎం జగన్ ప్రకటన ద్వారా 2020లోనే వికేంద్రీకరణ ప్రక్రియ ప్రారంభమై, 2021 నాటికి సెక్రటేరియట్ వస్తుందనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నా' అని అన్నారు.



**ఉత్తరాంధ్ర అభివృద్ధితోపాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు**

**వైకాపా నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్**

ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రశాంతతకు మారుపేరు.. సుందర ఆహ్లాదకర మహా విశాఖ నగరాన్ని సింహభాగంగా చేసుకుని సచివాలయం (ఎగ్జిక్యూటివ్ కేపిటల్) ఏర్పాటు చేసేందుకు సీఎం జగన్ మోహన్ రెడ్డి చేసిన ప్రకటనను సమర్థిస్తూ 120 కిలో మీటర్ల విశాల సుందర సాగర తీరం.. పుష్కలంగా మానవ వనరులు, వెడల్పైన రోడ్లు, ప్రముఖ పుణ్యక్షేత్రమైన సింహాద్రి నాధుడు కొలువై ఉన్న సింహాచలం, త్వరలో రానున్న మెట్రో రైలు, ప్రకృతికి రమణీయతకు పేరెన్నికగన్న ఆంధ్ర ఊటీ అరకులోయ తదితర ప్రాంతాలున్న విశాఖను రాజధానిలో భాగమైన సచివాలయాన్ని కలిగి ఉండడం విశాఖ వాసులతోపాటు ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాల ప్రజలు తమ అదృష్టంగా భావించవచ్చునని వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. సచివాలయాన్ని స్థాపిస్తే స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. చిన్న చిన్న వ్యాపారస్తులు వ్యాపార కలాపాలు లాభసాటిగా కొనసాగించేందుకు వీలుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## క్రూరత్వానికి పరాకాష్ట .. 9 హత్యాచారాలు

చెన్నకేశవులు 3 హత్యలు చేసినట్లు అంగీకరించారని తెలుస్తోంది. ఈ హత్యలన్నీ మహబూబ్నగర్, సంగారెడ్డి, రంగారెడ్డి, హైదరాబాద్, కర్ణాటక ప్రాంతాల్లోని హైవేల సమీపంలో చేసినట్టు నిందితులు ఒప్పుకున్నారని పోలీసు వర్గాల సమాచారం. ప్రతి ఘటనలోనూ మహిళలపై అత్యాచారం, హత్య చేసి.. మ ృతదేహాలను దిశ మాదిరిగానే దహనం చేసినట్టు పోలీసుల ఎదుట నిందితులు వాంగ్మూలం ఇచ్చినట్టు తెలిసింది. దీంతో గతంలో జరిగిన హత్యలకు సంబంధించిన డీఎన్ఏ రిపోర్టులను పోలీసులు పరిశీస్తున్నారు. హైవేల పక్కన జరిగిన హత్యలపై ఆరా తీస్తున్నారు. నిందితులు చెప్పిన సమాచారం ఆధారంగా ఘటనలు జరిగిన ప్రాంతాల్లో పోలీసులు ఆధారాలు సేకరిస్తున్నారు. ఎన్కౌంటర్పై కేసు కోర్టులో విచారణ జరుగుతుండటంతో మ ృతదేహాలను గాంధీ ఆస్పత్రిలో భద్రపరిచారు.

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా వికేంద్రీకరణను సమర్థిస్తున్నాం

చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా వికేంద్రీకరణ దిశగా ఆలోచించి అడుగులు వేయాలని, ఇందులో భాగంగా మూడు రాజధానులు రావాల్సిన పరిస్థితి కనిపిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి వ్యాఖ్యల నేపథ్యంలో బుధవారం జీవీఎల్ విలేకరులతో మాట్లాడారు.

## ఘనంగా జనసేన నాయకులు
# గెడ్డం బుజ్జి జన్మదిన వేడుకలు



పాయకరావుపేట : జనసేన అనకాపల్లి పార్లమెంటరీ రీజనల్ సెక్రటరీ, జిసిఆర్ ఫౌండేషన్ అధినేత గెడ్డం బుజ్జి జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు మండలంలోని గుంటపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. పాయకరావుపేట నియోజక వర్గ వ్యాప్తంగానున్న జనసేన కార్యకర్తలు, బుజ్జి అభిమానులు బుధవారం ఉదయంనుంచే గుంటపల్లి చేరుకుని పూలమాలలు, బొకేలతో బుజ్జికి జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు.

ఈ సందర్భంగా పలువురు జనసేన నాయకులు మాట్లాడుతూ రాజకీయాల్లో నిస్వార్ధ సేవతో ముందుకు వెళుచున్న తమ నాయకులు బుజ్జికి తామంతా అండదండగా వుంటామన్నారు.అనేక సేవా కార్యక్రమాలతో సమకాలీన రాజకీయాలకే వన్నె తెచ్చిన తమ నాయకుడు బుజ్జి మరిన్ని పుట్టిన రోజులు ఆనందంగా జరుపుకోవాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అలంకరించాలంటూ బుజ్జి అభిమానులు ఆంకాంక్షంచారు.

అనంతరం తన జన్మదినం సందర్భంగా పార్టీలకతీతంగా వందలాదిగా తరలివచ్చిన వివిధ పార్టీల నాయకులు, జనసేన కార్యకర్త లు,తన అభిమానులకు గెడ్డం బుజ్జి ధన్య వాదాలు తెలిపారు. తనకు అధికార పదవు లు లేకపోయినా తనను ఇంతగా ఆదరించి అక్కున చేర్చుకుంటున్న నియోజకవర్గ ప్రజలకు ఆజన్మాంతం రుణపడి వుంటానన్నా రు. అలాగే తన ప్రతి జన్మదినం రోజున రక్తదానం చేస్తున్న తన అభిమానుల రుణం ఎన్ని జన్మలెత్తినా తీర్చుకోలేనన్నారు.

గెడ్డం బుజ్జికి శుభాకాంక్షలు అందజేసిన వారిలో విశాఖ జిల్లా డిసిసిబి మాజీ డైరెక్టర్, జనసేన నాయకులు గెడ్డం కన్నబాబు, రమేష్, చైతన్య, తాకాసి ఉమా మహేశ్వర రావు, నారపురెడ్డి పద్మావతి, దుర్గారావు, టిడిపి నాయకులు వెలగా శ్రీనివాసరావు, సుధాకరరావు, మీగడ సత్తిబాబు, సూర్యనా రాయణ,గోప , బిఎస్ ఎన్, నూకరాజుతో పాటు పలువురు జనసేన కార్యకర్తలు, బుజ్జి అభిమానులు పాల్గొన్నారు.

## మహిళా గ్రూపుల బలోపేతానికి ఎస్‌బిఐ ముందంజ

**ఎస్‌బిఐ చీఫ్ జనరల్ మేనేజర్ మని పల్వేసన్**



పెందుర్తి : డ్వాక్రా గ్రూపు మహిళలు వివిధ వృత్తులు చేపట్టి ఆర్థికంగా బలోపేతం కావడానికి స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా ఎల్లప్పుడూ ఆర్థికంగా చేయూత అందిస్తూనే ఉంటుందని స్టేట్ బ్యాంక్ ఆ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ మని పల్వేసన్ మహిళలకు హామీ ఇచ్చారు. పెందుర్తి స్టేట్ బాంక్ ఆవరణలో డ్వాక్రా 15 గ్రూపులకు 3 కోట్ల రూపాయల ఆర్థిక రుణ చెక్కులను మహిళలకు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాటడుతూ డ్వాక్రా మహిళలు వివిధ వృత్తులు చేపట్టడానికి స్టేట్ బ్యాంక్ ఆ ఇండియా ఎటువంటి హామీలు లేకుండా లక్షలాది రూపాయల రుణాలు అందజేస్తుందన్నారు. ప్రతి మహిళ వారి కుటుంబం అభివృద్ధి సాధించడానికి ఈ ఆర్థిక సహకారం ఎంతో మేలు చేస్తుందన్నారు. ఏ వృత్తి చేపడితే అర్ధికంగా బలోపేతం అవతారో మహిళలు గుర్తించి ఆయా వృత్తులలో నైపుణ్యం సంపాదించి ఆర్థికంగా బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. పీఎందుర్తి స్టేట్ బాంక్ మేనేజర్ ఎస్.సోభన్ బాబు ఆధ్వర్యం లో ఈ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఝస్త్రఎ వై.నాగేశ్వరరావు, ంఎఱ పీ.ఆర్.ఓ రామ్మూర్తినాయుడు, ఎస్.బి.ఐ స్టాఫ్ ఎస్.వి.రమణమూర్తి, సిబ్బంది. పాల్గొన్నారు.

## సమయ పాలన పాటించకపోతే చార్జ్ మెమోలు
# కోర్ట్ కేసుల ఫైళ్లకు ఏ.ఓ లదే బాధ్యత

**విఎంఆర్డిఏ కమిషనర్ పి. కోటేశ్వర రావు**



విశాఖపట్నం : విఎంఆర్డిఏ కార్యాలయం లో పనిచేస్తున్న అధికారులు సిబ్బంది ఖచ్చితమైన సమయ పాలన పాటించాలని, లేనియెడల చార్జ్ మెమోలు ఇవ్వడం జరుగుతుందని విఎంఆర్డిఏ కమిషనర్ పి. కోటేశ్వర రావు ఆదేశించారు. బుధవారం విఎంఆర్డిఏ కమిషనర్ కార్యాలపు ఇంజినీరింగ్, ప్లానింగ్, సర్వే, ఐ.టి, రికార్డు రూం తదితర విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బందిని కలసి ఎవరెవరు ఏమేం పనులు చేస్తున్నారో ఆరా తీశారు. అదేవిధంగా ఉద్యోగుల విద్యార్హతలను, వారు చేస్తున్న పనులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్హతలకు తగ్గట్టుగా యువకులకు శిక్షణ నివ్వడమే గాక వారికి అదనపు పనులు కూడా చెప్పడం ద్వారా అనుభవజ్ఞులను చేయవచ్చని, భవిష్యత్తులో వారి సేవలు సంస్థ కు మానవ వనరులుగా ఉపయోగపడతాయని చీఫ్ అర్బన్ ప్లానర్ సురేశ్ కు సూచించారు. కొంతమంది సిబ్బంది ఆలస్యంగా రావడాన్ని గమనించిన కమిషనర్ ఉద్యోగుల నవంబర్ నెల బయో-మట్రిక్ వివరాలను ఇవ్వాలని అడ్మినిస్ట్రేషన్ విభాగధికారులను ఆదేశించారు. కార్యాలయానికి వచ్చిన ఉద్యోగులు స్వంత పనులపై బయిటకు

వెళ్లకూడదని, అలా వెళ్లవలసి వస్తే అనుమతి తీసుకోవడమే కాక రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. ఆలస్యంగా వచ్చే వారికి మెమో లు ఇవ్వాలని, ముందుగా ఒక సర్క్యులర్ ఇవ్వాలని సెక్రెటరీ ఏ.శ్రీనివాస్ కు సూచించారు. కార్యాలయం లో నున్న సి సి కెమెరాలన్నీ పని చేసేలా చూడాలని ఎలెక్ట్రికల్ ఈఈ కు సూచించారు.

కోర్ట్ కేసుల ఫైళ్లకు ఏ.ఓ లదే బాధ్యత: కోర్ట్ కేసులకు సంబంధించిన ఫైళ్లను సంబంధిత సెక్షన్ ఏ.ఓ లే పారా వైస్ రిమార్క్స్ రాయాలని, సకాలం లో స్పందించక పోయిన, కోర్ట్

ధిక్కరణ కేసులు పడిన సంబంధిత ఏ.ఓ. లదే పూర్తి బాధ్యత అని హెచ్చరించారు. లీగల్ అధికారులు దానిని పరిశీలించి కోర్ట్ పరిభాషలో ఉందా లేదా అనేదే పరిశీలిస్తారని, కేస్ వాస్తవ వివరాలను అధికారులే ధృవీకరించాలని అన్నారు. పెండింగ్ కేస్ ల పై తొందరగా సమాధానాలు రాయాలని , ఇక పై ఎక్కువ రోజులు పెండింగ్ ఉంటే సహించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం అధికారులు సిబ్బంది తో సమావేశం ఏర్పాటు చేసి సంస్థ గౌరవాన్ని పెంచేలా ప్రతి ఒక్కరూ పనిచేయాలని అన్నారు.

ఈ సమావేశం లో ఎస్టేట్ అధికారి లక్ష్మణ మూర్తి, చీఫ్ అక్కౌంట్ అధికారి హరి ప్రసాద్, ఈ ఈ లు, పి.ఓ లు ఇతర అధీకృలు, సిబ్బంది హాజరైనారు.

## విశాఖ ఉత్సవాల్లో స్టాళ్ళ ఏర్పాటుకు అవకాశం

**విఎంఆర్డిఏ సెక్రెటరీ ఏ.శ్రీనివాస్**

విశాఖపట్నం : విశాఖ ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 28, 29 తేదీలలో డా..వై.ఎస్.ఆర్. సెంట్రల్ పార్క్ లో ఫుడ్ కోర్ట్ లు, స్టాళ్ళ ఈర్పాటు చేసుకొనుటకు అనుమతించడం జరుగుతుందని విఎంఆర్డిఏ సెక్రెటరీ ఏ.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒక్కో స్టాల్ కు 10 ఇ20 అడుగుల ఖాళీ స్థలంను రెండు రోజులకు అల్లాట్ చేయడం జరుగుతుందని, ఒక్కో స్టాల్ కు రూ.10,000/- (10వేలు) + రూ.1800/- (18%) జి.ఎస్.టి తో పాటు అద్దె చెల్లించ వలసి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ నెల 19 నుండి 25వ తేదీ మధ్య లో కార్యాలయపు పని వేళల్లో దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు 8వ అంతస్తు లో నున్న వి.ఎం.ఆర్.డి.ఏ కార్యాలపు రెవెన్యూ అడ్మినిస్ట్రేటివ్ అధికారి ని సంప్రదించాలని తెలిపారు. ఇతర వివరాలకు 9885875888, 81255 59029 సంప్రదించాలన్నారు.

## నేడు ద్రోణంరాజు సత్యనారాయణ 87వ జయంతి వేడుకలు



విశాఖ సిటీ : ఉత్తరాంధ్ర రాజకీయ దిగ్గజం, దివంగత పార్లమెంటు సభ్యులు స్వర్గీయ ద్రోణంరాజు సత్యన్నారాయణ 87వ జయంతిని పురష్కరించుకొని గురువారం సాయంత్రం 4 గంటలకు సిరిపురం జంక్షన్ గురజాడ కళాక్షేత్రంలో జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ రావు తెలియజేశారు. బుధవారం ఉదయం హోటల్ దస్పల్లలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన తండ్రి ద్రోణంరాజు సత్యనారాయణ తాను నమ్మిన గాంధీ సిద్ధాంతంతో ఉత్తరాంధ్రలో రాజకీయ నాయకులకు ఒక గురువుగా కీర్తి పొందారని, ఎంతోమంది రాజకీయంగా ఎదగడానికి కృషి చేశారని పేర్కొన్నారు. విశాఖతో పాటు ఉత్తరాంధ్ర ప్రాంతం అన్ని విధాలా అభివృద్ధి చెందడానికి ఎన్నో పోరాటాలు చేశారని, ప్రభుత్వం ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు జరిగే విధంగా కృషి చేసి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన జయంతి కార్యక్రమానికి జిల్లాలోని పార్లమెంట్ సభ్యులు, శాశన సభ్యులు, రాజకీయ ప్రముఖ నాయుకులు, మేధావులు, ద్రోణం అభిమానులు పెద్ద ఎత్తున హాజరు కానున్నారని ద్రోణంరాజు శ్రీనివాస్ తెలిపారు. ఈ జయంతి వేడుకలు నగర వైకాపా అధ్యక్షులు వంశీ కృష్ణ శ్రీనివాస్ అధ్యక్షతన జరుగుతాయని తెలిపారు. ఈ సమావేశంలో వైకాపా నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే, విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైకాపా ఇన్చార్జ్ డాక్టర్ మల్ల విజయప్రసాద్, వైకాపా నాయకులు వుడా రవి, రాజు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## అన్నమయ్య భక్తి మంజిరి సంకీర్తనోత్సవాలు ప్రారంభం




విశాఖపట్నం : అల్లిపురం వెంక టేశ్వరమెట్టపై వేంచేసి యున్న శ్రీ బలిగిరి ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి దేవా లయ ప్రాంగణంలో భక్తి సంకీర్తనా సేవసంస్థ అన్నమయ్య భక్తి మంజిరి వారి ఆధ్వర్యంలో ధనుర్మాస సందర్భంగా 18వ సంకీర్తనా మహాయజ్ఞం భక్తి సంకీర్తనా మహోత్సవాలు ఘనంగా ప్రారంభ మయ్యాయి. 18వ సంకీర్తనా మహా యజ్ఞానికి ముఖ్యఅతిథిగా ఆలయ కార్యనిర్వహణాధికారిణి కె. పద్మావతి విచ్చేసి జ్యోతిని వెలిగించి సంకీర్తనా మహా యజ్ఞాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె ప్రసంగిస్తూ సంకీర్తనా ప్రియుడైన విష్ణుమూర్తినిఆ వైకుంఠవాసుని శ్రీ వెంకటేశ్వరుని అన్నమాచార్య సంకీర్తనతో సేవించడం గొప్ప విశేషమన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి అనుగ్రహంతో లోకమంతా సుభిక్షంగా ఉండా లని ఆకాంక్షించారు. గౌరవ అతిథిగా విచ్చేసిన సంస్థ ముఖ్య సలహాదారు ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం.వి.రాజశేఖర్ మాట్లాడుతూ భక్తి సంకీర్తనలతో మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి స్వరూపానికి అన్నమాచార్య సంకీర్తన ప్రతీకగా నిలిచిందన్నారు.


సభానంతరం శరగడ నూకరాజు వారి భక్తిమంజిరి బృందం అన్నమాచార్య సంకీర్తనలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణా ధికారిణి కె. పద్మావతి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, ఆలయ అర్చకులు జి.రాఘవా చారి స్వామి, అన్నమయ్య భక్తిమంజిరి భక్త కార్యవర్గం బి.మంగయమ్మ, వి.వేణు గోపాల రావు, ఎ. వెంకటేశ్వరరావు, బి.విజయ భారతి, కె.బంగారయ్య, బి.వి.రమణ మూర్తి, జి.ఇందిరా దేవి, పి.వెంకటనరసింహారెడ్డి, ఎం.నాగేశ్వరరావు, అప్పారావు, కె.ఎస్.ఎన్.రాజు, డి.ఎస్.బి.తిలక్, పి.శంకర్రావు, కె.చిన్న, ఓ.సునీత, దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 20,21 తేదీలలో స్టాటిస్టిక్స్ ప్రయోజనాలపై గీతం వర్క్‌షాప్

సాగర్‌నగర్ : గణాంక శాస్త్రం (స్టాటిస్టిక్స్)కు వివిధ రంగాలలో పెరుగుతున్న ప్రాధాన్యత దృష్ట్యా డిసెంబర్ 20,21 తేదీలలో ''అప్లికేషన్స్ ఆఫ్ స్టాటిస్టిక్స్'' అనే అంశంపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు విభాగం అధిపతి డాక్టర్ ఎ.చంద్ర శేఖర్ తెలిపారు. ఈ వర్క్‌షాప్‌నకు యూనివర్సిటీ ఆఫ్ సౌత్ ఫ్లోరిడా స్టాటిస్టిక్స్ నిపుణుడు డాక్టర్ ఎమ్.వెంకటేశ్వర రావు, జీవ గణాంక శాస్త్ర నిపుణుడు (బయోస్టాటిస్టీషయన్) కె.సంపత్ రిసోర్స్ పర్సన్‌లుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. సుప్రసిద్ధ భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 132వ జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న ఈ వర్క్‌షాప్‌లో పరిశ్రమలలో గణాంక శాస్త్ర ఉద్యోగస్తులు, విశ్వవిద్యాలయాలలోని బోధనా సిబ్బంది, పరిశోధక విద్యార్థులతో పాటు అండర్ గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులు పాల్గొన వచ్చునన్నారు. వర్క్‌షాప్‌లో భాగంగా నిర్వహించే కంప్యూటర్ ఆధారిత అవగాహన కార్యక్రమంలో పాల్గొనడానికి వీలుగా కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. ఆసక్తిగల వారు గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో గల గణిత శాస్త్ర విభాగాన్ని సంప్రదించాల్సిందిగా సూచించారు.

## రష్యన్ 'వర్సిటీతో గీతం అవగాహనా ఒప్పందం

**ఫిన్‌టెక్, బయోమెడికల్ రంగాలపై దృష్టి**



సాగర్‌నగర్ : బయో మెడికల్ ఇంజనీరింగ్, ఫిన్‌టెక్ రంగాలపై సంయుక్త అధ్యయనాలను చేపట్టడానికి వీలుగా గీతం డీమ్డ్ విశ్వవిద్యా లయంలో రష్యాకు చెందిన యూరల్ ఫెడరల్ విశ్వవిద్యాలయం బుధవారం అవగా హనా ఒప్పందాన్ని కుదుర్చుకుంది. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ సమక్షంలో రిజిస్ట్రార్ కె.వి.జి.డి బాలాజీ, యూరల్ ఫెడరల్ విశ్వవిద్యాలయం అకడమిక్ ప్రొఫెసర్ అల్కేసి క్లియోవ్ అవగాహనా ఒప్పందంపై సంతకాలు చేశారు. క్యూ.ఎస్.ప్రపంచ ర్యాంకింగ్‌లలో 376వ స్థానంలో ఉన్న యూరల్ ఫెడరల్ విశ్వవిద్యాలయం తమ విద్యార్థులను విశాఖకు పంపడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న ఎంబిఎ కోర్సులను, ఇక్కడి మౌలిక సదు పాయాలను పరిశీలించింది. ఈ సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ రష్యా నుంచి గీతంకు వచ్చి ఒక సెమిస్టర్ కోర్సు పూర్తి చేసే విద్యార్థులకు నూతన ఆవిష్కరణలు, బయోమెడికల్, ఫిన్‌టెక్ అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. కాగా రెండు విశ్వవిద్యాలయాలు సంయుక్తంగా పరిశోధనలు చేపట్టడానికి గల అంకాశాలను పరిశీలిస్తామని ఆయన పేర్కొన్నారు. పట్టణ వ్యర్థాల శుద్ధి, పర్యావరణం వంటి అంశాలపైనా రెండు విశ్వవిద్యాలయాలు కలిసి పని చేయాలని సూచించారు. కొత్త అండర్ గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులను రూపొందించాలని నిర్ణయించినట్లు గీతం వైస్ ఛాన్సలర్ తెలిపారు.కార్యక్రమంలో యూరల్ ఫెడ్రల్ విశ్వవిద్యాలయం గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్ అలెక్సాండర్ యాసిన్, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఇన్‌ఛార్జి డైరక్టర్ ప్రొఫెసర్ పి.షీలా, డిప్యూటీ డైరక్టర్ ప్రొఫెసర్ శాయి సుధాకర్, గీతం అంతర్జాతీయ విద్యార్థి వ్యవహరాల విభాగం డైరక్టర్ కె.పి.సి.కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యదేవుని హుండీల లెక్కింపు ఆదాయం 21 రోజులకు రూ.85.67 లక్షలు

*- హుండీల లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్న ఈవో వి.త్రినాధరావు,చైర్మెన్ ఐ.వి.రోహిత్*



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తాలూకా హుండీలు లెక్కింపు బుధవారం నిర్వహించారు.గడచిన 21 రోజులకు గాను సత్యదేవుని హుండీల ఆదాయం రూ.85,67,758 /-(ఎనభై ఐదు లక్షల,అరవై ఏడు వేల,ఏడువందల యాభై ఎనిమిది రూపాయలు)రాగా బంగారం 48 గ్రాములు,వెండి 642 గ్రాములు,యుయస్ఏ కరెన్సీ 3,175 డాలర్లు,సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇరాన్ 33,00,000 రియాల్స్,సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ శ్రీలంక రూ.1,000/- మరియు ఇతర విదేశీ ద్రవ్యముతో పాటు రద్దయిన పాత కరెన్సీ రూ.9,000/- లభ్యమయ్యాయి.

ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం ఈవో వి.త్రినాధరావు,ఏసి రమేష్ బాబు,చైర్మెన్ ఐ.వి.రోహిత్,ఏఈవో ప్రసాద్ మరియు దేవస్థానం అధికారులు,సిబ్బంది,వ్రత పురోహితులు, అర్చకులు, నాయీ బ్రాహ్మణులు,శ్రీహరి సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


దర్శించండి | భక్తకోటికి ఆహ్వానం | తరించండి

**శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం, బురుజుపేట, విశాఖపట్నం**

ఫోన్: 0891-2566514, 2568645, 2566515, 2711725 www.srikanakamahalakshmitemple.org

**మార్గశిర మాసత్సములు-2019 తేది 27.11.2019 నుండి 26.12.2019 వరకు**

**24 గంటలు అమ్మవారి దర్శనం లభించును**

పండుగ పర్వదినములు
28.11.2019 - మొదటి లక్ష్మీవారం
05.12.2019 - రెండవ లక్ష్మీవారం
12.12.2019 - మూడవ లక్ష్మీవారం
19.12.2019 - నాల్గవ లక్ష్మీవారం
26.12.2019 - ఆఖరి లక్ష్మీవారం

రధోత్సవం
తేది 21.12.2019 శనివారం సా. గం. 4.30 ని.లకు

వేద సభ
తేది. 15.12.19 ఆదివారం
సా.4.05 గం.ల నుండి
7.00 గం.ల వరకు

అర్చక సదస్సు
తేది. 22.12.19 ఆదివారం
సా.4.00 గం.ల నుండి
7.00 గంల వరకు

అన్ని దానములలో కెల్లా అన్నదానం గొప్పది. అన్నదానమునకు మించిన దానం లేదు. కోటి కన్నాదానముల కన్నా అన్నదానం గొప్పది. కావున నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగస్వాములు కండి. Online A/c No. 060810011050085, Andhra Bank, IFSC Code ANDB0000608

శ్రీ అమ్మవారి సేవలకు మరియు ఇతర విరాళముల కొరకు Online A/c No. 06081001106691, Andhra Bank, IFSC Code ANDB0000608



అష్టైశ్వర్య ప్రదాయని భక్తుల పాలిటి కల్పవల్లి అయిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారిని పవిత్ర మార్గశిరమాసములో దర్శించి తరించ ప్రార్ధన

Email ID: endow-eokanaka@gov.in

మార్గశిరమాస ప్రత్యేక పూజలు
లక్ష్మీవారం (1 పూజ) విశేష పంచామృతాభిషేకం రూ.7500/-
లక్ష్మీవారం మినహా మిగతా రోజులు (1పూజ) రూ.2500/-
స్వర్ణపుష్పార్చన (అష్టదళ పద్మారాధన) రూ.1116/-
(ప్రతి మంగళవారం ఉదయం 7.00 గంల నుండి 8.00 గంల వరకు నిర్వహించబడును.

సూర్యగ్రహణం కారణంగా తేది: 26.12.19 సాయంత్రం 7.00 గంల వరకు దర్శనములు లభించవు.
సహస్ర ఘటాభిషేకం తేది. 26.12.19 సాయంకాలం జరుగును

మహాన్నదానం
తేది. 19.12.2019 ఉదయం 11.00 గంల నుండి

మార్గశిరమాసం దర్శనములు వివరములు
1. మార్గశిరమాస గురువార విశిష్ట దర్శనం, రూ.500/- (మనిషికి)
2. విశిష్ట అతిథి దర్శనం రూ.200/- (మనిషికి) (గురువారం మినహా)
3. ప్రత్యేక దర్శనం రూ.100/-లు (మనిషికి)
4. ప్రత్యేక దర్శనం రూ.20/- (మనిషికి)
5. ఉచిత దర్శనం

(సం) శ్రీ ఎస్.వి.ఎస్.ఎస్. మూర్తి
ఉప కమిషనర్ కార్యనిర్వహణాధికారి

# విజయభాను సంపాదకీయం

## రాష్ట్రంలో ఉల్లి లొల్లి

భారతీయ పట్టణ, మధ్యతరగతి వర్గానికి వాతావరణ మార్పుతో వచ్చే చేదనుభవాలను రుచి చూపిస్తున్న ది. ఎవరికి ఇష్టమున్నా లేకున్నా ఉల్లిగడ్డ కొరత సమ స్య రాబోయేరోజుల్లో ప్రజా జీవితం ఎలా ఉండబోతున్నదో తెలియజెప్పుతున్నది. ఈ నేపథ్యంలోంచే గతకొన్ని రోజులుగా ఒక కిలో ఉల్లిధర వంద రూపాయలకు పైగానే ఉంటున్నది. ఈ క్రమం లో ప్రభుత్వం మాత్రం చేష్టలుడిగి తమా షా చూస్తున్నది. ఉల్లి కొరతను తీర్చటానికి ఏ ప్రయత్నమూ చేయటం లేదు. గత వానకాలపు ఉల్లి పం ట మార్కెట్‌లోకి వచ్చిన తర్వాత కూడా దేశవ్యాప్తంగా ఉల్లి కొరత సమ స్య తీరటం లేదు.కేంద్ర వ్యవసాయశాఖ 2019 ఆగస్టు 29 అంచనా ప్రకారం.. దేశవ్యాప్తంగా 2018-19 సంవత్సరంలో (జూలై నుంచి జూన్ వరకు) 23. 28 మిలియన్ టన్నుల ఉల్లి పంట వచ్చింది. ఇది గత సంవత్సరం కన్నా వచ్చిన ఉల్లిపంట 23.26 మిలియన్ టన్నుల కన్నా కొంచెం ఎక్కువగా నే ఉన్నది. యాసంగి (ఎండాకాలం) పంట కూడా ఎప్పుడూ వచ్చే పం టలో 65 శాతం దాకా వచ్చింది. ఇదేక్రమంలో దేశంలో అకాల వర్షాలు, అవసరమైన దానికన్నా ఎక్కువ వర్షాల కారణంగా మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటకలో ఉల్లి పంట తీవ్రంగా నష్టపోయింది. పంట నష్టపోవటమే కాకుండా రైతులు, వ్యాపారుల దగ్గర నిల్వ ఉంచిన ఉల్లిగడ్డ కూడా పెద్దమొత్తంలో పాడైపోయింది. ఈ ప్రభావం వానకాలపు పంటపై కూడా తీవ్రంగా పడింది. ఇక్కడే మరొక విషయం కూడా గమనంలోకి తీసుకోవాలి. గత కొన్నేండ్లుగా ఉల్లి ఉత్పత్తిలో మెరుగైనస్థితిలోనే దేశం ఉన్నది. దశాబ్దకాలాన్ని తీసుకుంటే ఉల్లి ఉత్పత్తిలో 40 శాతం వృద్ధి ఉన్నది. 2012-13లో 16.81 మిలియన్ టన్నుల ఉల్లి ఉత్పత్తి అయితే, 2018-19 నాటికి అది 23.48 మిలియన్ టన్నులకు చేరుకున్న ది. ఈ క్రమంలోనే మరొకవైపు ఉల్లి రైతులు తీవ్ర నష్టాల పాలయ్యారు. ఎందుకంటే ఉల్లి ఉత్పత్తి పెరిగి ధరలు అమాంతం పడిపోవటం మూలంగా ఉల్లి రైతులు తీవ్రంగా నష్టపోయి కన్నీటి పాలయ్యారు. ఈ నేపథ్యంలోనే మధ్యప్రదే శ్ ప్రభుత్వం రైతుల నుంచి ఉల్లిని 800 రూపాయలకు క్వింటాల్ చొప్పు న కొని అతితక్కువ ధరకే ప్రజలకు అందుబాటులో ఉంచింది. దీంతో ప్రభుత్వానికి 785 కోట్ల రూపాయల నష్టం వచ్చింది. ఇదేక్రమంలో 2019 మార్చి, ఏప్రిల్ నాటికి కూడా దేశంలో ఉల్లి కొరత ఆనవాళ్లు కనిపించలేదు. అదే సమయంలో ఉల్లి పంట తీవ్రంగా నష్టపోయిన అసాధారణ పరిస్థితులేవీ కనిపించలేదు. ఉల్లి పంట ఉత్పత్తి, దిగుబడిలో అసాధారణ పరిస్థితులేవీ లేవు. ఫలితంగా ధరల్లో పెరుగుదల కూడా కనిపించలేదు. ఈ పరిస్థితుల్లోనే ప్రభుత్వం ధరల స్థిరీకరణ ఫండ్ (పీఎస్ఎఫ్) కింద 57,372.90 టన్నుల ఉల్లిని కొనుగోలు చేసింది. సాధారణ పరిస్థితుల్లో ఈ నిల్వలు ప్రజా అవసరాలకు సరిపోతాయి. ధరలను స్థిరంగా ఉంచుతాయి. సరిగ్గా ఇలాంటి పరిస్థితుల్లోనే వానకాలపు ఉల్లి పంట మార్కెట్‌లోకి వచ్చింది. ఈ సమయంలోనే విపరీతమైన వానలతో వ్యాపారులు, ప్రభుత్వం వద్ద నిల్వ ఉంచిన ఉల్లిగడ్డ పెద్ద మొత్తంలో పాడైపోయింది. ఒక అంచనా ప్రకారం.. 30,672 టన్నుల ఉల్లి పనికి రాకుండాపోయింది. అయితే ఈ ఏడు అతివృష్టి కారణంగా ఉల్లిపంట మాత్రమే నష్టపోలే దు. సోయాబీన్ లాంటి పంటకూడా తీవ్రంగా నష్టపోయింది. సోయాబీన్ సుమారుగా 10 మిలియన్ టన్నుల ఉత్పత్తి ఉంటుంది. అయితే గత సంవత్సరాల ఉత్పత్తి 10.3 మిలియన్ టన్నులతో పోలిస్తే, ఈ ఏడు 9 మిలియన్ టన్నుల సోయా పంట వచ్చింది. ఈ పరిస్థితుల్లో అటు ప్రజలు కానీ, ప్రభుత్వం కానీ పెద్దగా గాబరా పడలేదు. ఎందుకంటే సోయానుంచి వచ్చే వంటనూనెల స్థానంలో ఇండోనేషియా, మలేషియా నుంచి తక్కువ ధరకే వచ్చే పామ్ ఆయిల్‌తో ప్రజా అవసరాలను తీర్చా రు. కాబట్టి సోయా పంటలో వచ్చిన నష్టం ప్రభావం జన జీవితాలపై ఏ మాత్రం లేదు. అలాగే చెరుకు పంట ఉత్పత్తిలో కూడా ఇదే పరిస్థితి ఉన్నది. గతేడాది చెరుకు పంట 33.16 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరిగింది. అది ఈ ఏడాది 2019-20కి వచ్చేటప్పటికీ అది 26.85 మిలియన్ టన్నులకు పడిపోయింది. అయితే ప్రభుత్వం వద్ద ఇప్పటికే చెరుకు ఉత్పత్తి నిల్వలు పుష్కలంగా ఉండటంతో చెరుకు ఉత్పత్తిలో వచ్చిన తరుగుదల ప్రభావం లేకుండా చూశారు. మరోమాటలో చెప్పాలంటే చెరుకు రైతులకు గిట్టుబాటు ధర కూడా రాని పరిస్థితి ఉన్నది. దీంతో చెరుకు రైతులు నష్టపోయిన స్థితి ఏర్పడింది. ఇదే తరహాలో.. తృణ, పప్పుధా న్యాల ఉత్పత్తిలోనూ కనిపిస్తుంది. ప్రభుత్వ అంచనాల ప్రకారం దేశ వ్యాప్తంగా వానకాలపు పంటలో పప్పుధాన్యాల ఉత్పత్తి 82.3 లక్షల టన్నులు ఉంటుందనుకుంటే అందులో 6 లక్షల టన్నుల ఉత్పత్తి తగ్గుదల కనిపించింది. ఈ తగ్గుదల రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో అతివృష్టి కారణంగా ఏర్పడింది. పప్పు, తృణధాన్యాలు పండించిన రైతుల సమస్యలు ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలే దు. అయినా దేశవ్యాప్తంగా తృణ, పప్పుధాన్యాల కొరత ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడలేదు.

## స్వచ్ఛ సర్వేక్షణ్‌పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం

### స్వచ్ఛ సర్వేక్షన్ పై భారత క్రికెటర్ల ద్వారా నగర ప్రజలకు సందేశాలు

### సెలబ్రిటీలు ద్వారా విస్తృత స్థాయి ప్రచారం .. జివిఎంసి కమిషనర్ డా.జి.సృజన




విశాఖపట్నం: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో 2020లో విశాఖ ప్రదమస్థానమే లక్ష్యంగా జివియంసి కమిషనర్ డా.జి.సృజన వినూత్నంగా విస్తృత స్థాయిలో ప్రచారాన్ని ప్రారంభించారు. బుధవారం నగరంలో ఎసిఎ-విడిసిఎ డా.వై.ఎస్ రాజశేఖరరెడ్డి క్రికెట్ స్టేడియంలో ఇండియా, వెస్టిండీస్ జట్ల మధ్య జరుగుతున్న ఒకరోజు క్రికెట్ మ్యాచ్ ఆవరణలో స్వచ్ఛ సర్వేక్షణ్ 2020 లో విశాఖ నగరం గురించి సెలబ్రిటీలు, క్రికెటర్లు ప్రముఖులు, పారిశుధ్య కార్మికుల నుండి ఉన్నతాధికారులు నుండి ప్రజలకు సమదేశాలను తీసుకోవలసినదిగా జివియంసి అధికారులతో ప్రచారం నిర్వహించారు.

ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ ప్రముఖ క్రికెటర్లు వ్యాఖ్యాతలు సునీల్ గవాస్కర్, సంజయ్ మంజేరకర్, వివిఎస్ లక్ష్మణ్, వేణుగోపాలరావు, కామెంటేటరు హర్ష బోగ్లే, ముంబై ఐపిఎల్ క్రికెటర్ షాబుద్దీన్, సచిన్ టెండూల్కలర్ వీరాభి మాని గౌతమ్, ఆంధ్ర మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.పి.వి.సుధాకర్, విశాఖ డిప్యూటీ పోలీస్ కమిషనర్ ఎస్ రంగారెడ్డి, ఏ.యు జర్నలిజం విభాగాధిపతి బాబివర్ధన్, మాజీ ఎమ్మెల్యే విష్ణు కుమార రాజు, విశాఖ క్రికెట్ అభిమా నులు, పలు వురు ఉన్నతాధికారులు తదితరులు స్వచ్ఛసర్వేక్షణ్‌లో అందాల సుందర విశాఖ నగరం పరిశుభ్ర నగరాల జాబితాలో ప్రధమ స్థానం సాధించాలని, విశాఖనగరం ఇతర నగరాలకు ఆదర్శంగా నిలవాలని, 'ఐ సపోర్ట్ వైజాగ్' అనే నినాదంతో సందేశాలిస్తూ స్టేడియంలో ప్రజల అవగాహన కొరకు వారిని చైతన్యపరుస్తూ ప్రచారం చేశారని, ఈ ప్రచారాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా, పత్రికల ద్వారా విస్తృత స్థాయి ప్రచారాన్ని స్వచ్ఛ సర్వేక్షణ్ పూర్తయ్యేవరకు నగర ప్రజలలో అవగాహన కల్పిస్తామని కమిషనర్ తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో అదనపు కమిషనర్ డా. వి. సన్యాసి రావు, ప్రధాన వైధ్యాధికారి డా. కె.ఎస్.ఎల్.జి శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.1,00,000/- విరాళం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి విశాఖపట్నం జిల్లా మర్రిపాలెం కు గ్రామానికి చెందిన శ్రీమతి జి.వి.కృష్ణవేణి రూ.1,00,000/- విరాళమును దేవస్థానం ఈవో వి.త్రినాధరావు కు అందజేసి దీనిపై వచ్చు వడ్డీతో ప్రతీ సంవత్సరం నవంబరు 2వ తేదీన జగన్నాధ స్వామి పేరున అన్నదానం జరిపించవలసినదిగా కోరారు.

ఈ సందర్భంగా దాతలను ఈవో వి.త్రినాధరావు అభినందించారు.

## అర్హులం కాకపోతే ఇళ్ల పట్టాలు ఎలా ఇచ్చారు

### అధికారులను ప్రశ్నించిన మత్స్యకారులు



అచ్యుతాపురం : అర్హులం కాకపోతే ఇళ్ల పట్టాలు ఎలా ఇచ్చారని అధికారులను పూడి మడక మత్స్యకారులు ప్రశ్నించారు. బుధవారం మండలంలో మత్స్యకార గ్రామమైన పూడిమడకలో నిర్మించిన హుధూద్ ఇళ్లులు కేటాయింపులో అనర్హులు న్నారన్న పిర్యాదు మేరకు విచారణకు వెళ్లిన అధికారులను మత్స్యకారులు ప్రశ్నించారు. ప్రశ్నించిన వారిలో గ్రామ పెద్దలు ఉమ్మిడి అప్పారావు, మేరుగు చినరాజులు, ఉమ్మిడి జగన్, హుధూద్ ఇళ్లులులో నివాసముంటున్న మత్స్యకారులు ఉన్నారు.

## వెనుకబాటును జయిద్దాం.. అభివృద్ధిని సాధిద్దాం!

- సాహసోపేత నిర్ణయం తీసుకున్న సీఎం జగన్‌కు కృతజ్ఞతాభినందనలు
- ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి అధ్యక్షుడు రాజు గౌడ్



విశాఖపట్నం: గ్రేటర్ విశాఖను పరిపాలనా రాజధానిగా మార్చే అవకాశం ఉందంటూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి శాసనసభలో చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నాం, హర్షిస్తున్నాం సహజసిద్ధమైన సముద్ర తీర నగరం విశాఖను పరిపాలనా రాజధానిగా చేయడం మంచి నిర్ణయం. అందుకు ధన్యవాదములు. రోడ్, రైల్, ఎయిర్, వాటర్ కనెక్టివిటీతో విశాఖ నగరం రాజధానిగా అందరి ఆశలు ఆకాంక్షలను నెరవేర్చే నగరంగా మారుతుంది. కాస్మోపాలిటన్ మెట్రో నగరం పరిపాలనా కేంద్రంగా కూడా మారితే విశ్వనగరంగా ప్రసిద్ధి చెందడం ఖాయం. అందుకు విశాఖ ప్రజలు తమ సహకారాన్ని అందించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉన్నారు.. ఉంటారు. ఖబడ్దార్ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ గత ఐదు సంవత్సరాలు ఉత్తరాంధ్ర అభివృద్ధిని గాలికి వదిలేసి కేవలం తన బినామీల కోసం అమరావతి ప్రాంతాన్ని రాజధాని చేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలనా కాలంలో విశాఖను ఐటి హబ్‌గా అభివృద్ధి చేశారు. కానీ చంద్రబాబు హయాంలో లోకేష్ విశాఖలోని ఐటీ కంపెనీలను కూడా విజయవాడ ప్రాంతానికి తరలించారు. ఏ ఒక్క ఐటీ కంపెనీ కూడా రాకుండా చేశారు. ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని విశాఖ అభివృద్ధిని అడ్డుకున్నారు. ఉత్తరాంధ్ర ప్రజలు ఉద్యోగాలు లేక వలసలు పోయే దుస్థితికి వచ్చారు, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టును కూడా ఏ మాత్రం పట్టించుకోలేదు, ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు బుద్ధి తెచ్చుకొని సీఎం జగన్మోహన్ రెడ్డి విశాఖను పరిపాలనా పరమైన రాజధానిగా ప్రకటించినందుకు అభినందించాలని, సహాయ సహకారాలు అందించాలని, లేనిపక్షంలో ఉత్తరాంధ్ర ప్రజలు ఇప్పటికే చంద్రబాబు నాయుడుకి తమ ఓటు హక్కుతో బుద్ధి చెప్పా రని.. మార్పు రాకపోతే రానున్న కాలంలో టిడిపిని భూస్థాపితం చేస్తారని పెదవాల్తేరులోని సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి అధ్యక్షుడు రాజు గౌడ్ హెచ్చరించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలని రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అనునిత్యం ప్రజల కోసం ఆలోచిస్తూ పాటుపడుతున్న ఏపీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన వికేంద్రీకరణ కోసం రాష్ట్రంలో మూడు రాజధానులు ఏర్పాటు చేస్తామనడం శుభపరిణామమని, మూడు రాజధానుల నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని,, విశాఖ అభివృద్ధిని ఇక ఎవరూ ఆపలేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస రావు, కృష్ణ, నాయుడు, రవి తదితరులు పాల్గొన్నారు.

### పునరావాస బాధితులకు ప్రతిపాదించిన

## ఇళ్ళ నిర్మాణం పూర్తి చేయండి

### - జివిఎంసి కమిషనర్ డా.జి.సృజన

విశాఖపట్నం: అల్లూరిసీతరామరాజు నగర్‌లో పునరావాస బాధితులకు ప్రతిపాదించిన ఇళ్ళ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని జివియంసి కమిషనర్ డా.జి.సృజన అన్నారు. బుధవారం నాలుగవ జోన్ 34వ వార్డులో అల్లూరి సీతారామారాజు నగర్‌లో పునరావాస బాధితులు ఏర్పాటు చేసుకున్న గుడారాలను పరిశీలించారు.

ఈ పరిశీలనలో అక్కడ నివశిస్తున్న వారి సమస్యలను కమిషనర్ అడిగి తెలుకొనగా, నివాసితులు స్పందిస్తూ, కొన్ని సంవత్సరాలుగా తాము ఇక్కడ నివశిస్తున్నామని, గత సంవత్సరమ మా గుడారాలను ఖాళీ చేయించి మాకు పక్కా ఇళ్ళను నిర్మించి ఇస్తామని అధికారులు చెప్పారన్నారు. ప్రతిపాదించిన ఇళ్ళ నిర్మాణం సగంలో ఆగిపోయిందని, మాకు వేరే పునరావాసం లేకపోవడం వలన ఈ పరిసరాలలోనే మరలా గుడారాలు వేసుకొని జీవనం సాగిస్తున్నామని కమిషనర్‌కు తెలిపారు. అందుకు తగిన కారణాలను పి.డి యుసిడి వై.శ్రీనివాసరావును, సూపరింటెండింగ్ ఇంజనీరు గణేష్ బాబును కమిషనర్ వివరాలు తెలుపుమన్నారు.

అల్లూరి సీతారమరాజు నగర్‌లో పునరావాస బాధితులకు 2.5 ఎకరాల ఖాళీ స్థలంలో 472 పక్కా ఇళ్ళు నిర్మించి ఇవ్వటానికి ప్రభుత్వం ఏ.పి టిడ్కో ద్వారా నిర్మాణం చేపట్టిందని రివర్స్ టెండరింగ్ వలన బాధితులలో కొంత మందికి షెడ్యూల్డు ట్రైబ్ సర్టిఫికేట్స్ రెవిన్యూ విభాగం నుండి రానందున, బ్యాంకు రుణాలు ఆగిపోయినందున ఈ నిర్మాణం ఆగిపోయిందని పి.డి యుసిడి వై.శ్రీనివాసరావు, ఎస్.ఇ గణేష్‌బాబు కమిషనర్‌కు వివరించారు.

అనంతరం కమిషనర్ మాట్లాడుతూ అక్కడ నివాసితులకు వేరేచోట ఇళ్ళ ఇస్తామని తెలుపుగా, స్థానికులు ఆగిపోయిన ఇళ్ళ నిర్మాణాన్ని పూర్తి చేసి అందులోనే పునరావాసం కల్పించవలసినదిగా కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు.

ఆగిపోయిన ఇళ్ళ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి ఈ నివాసితులకు పునరావాసం కల్పించుటకు చర్యలు చేపట్టవలసినదిగా పి.డి యుసిడి వై.శ్రీనివాసరావును, ఇంజనీరింగు అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో డిఇఇ శంకర్ కుమార్, ఎఎంఓహెచ్ -4 రాజేష్, శానిటరీ సూపర్‌వైజర్ కిషోర్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్ అభివృద్ధికి రూ.857 కోట్లు

### ఎస్.పి.డి. హరిప్రసాద్ కూనపురెడ్డి



విశాఖపట్నం: రాష్ట్రంలోని ఉన్నత విద్యాలయాల్లో విద్యార్థులకు మృదు నైపుణ్యం లో శిక్షణ ఇచ్చేందుకు రూ.857 కోట్ల 43 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు రాష్ట్రీయ ఉచ్చత శిక్షణ అభియాన్ రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ హరి ప్రసాద్ కూనపురెడ్డి వెల్లడించారు. బుధవారం సెయింట్ జోసెఫ్ కళాశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూసా తోడ్పాటుతో రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు కళాశాలల్లో విద్యలో నాణ్యత పెరిగిందని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ.439 కోట్ల 30 లక్షలు నిధులు విడుదల చేశామని రూ.252 కోట్ల 65 లక్షలు ఖర్చు చేశారన్నారు. మరో రూ.418 కోట్ల 13 లక్షలు విడుదల చేయనున్నట్లు తెలిపారు. భారతదేశంలో అత్యంత ప్రతిభ కలిగిన విద్యాలయాలు 10 ఉండగా ఆంధ్ర ప్రదేశ్ ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. కేరళ ప్రథమస్థానంలో ఉండగా తెలంగాణ 6 వ స్థానంలో ఉందని చెప్పారు. ఎక్సలెన్సీ లో దేశంలో పది విశ్వవిద్యాలయాలను ఎంపిక చేయగా రాష్ట్రంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం, శ్రీ వెంకటేశ్వరా విశ్వ విద్యాలయాలు ఎంపికయ్యాయి అన్నారు. ఈ రెండు యూనివర్సిటీలకు రూ.100 కోట్ల చొప్పున ప్రత్యేకంగా ఇచ్చామన్నారు. తమ ఆర్థిక సహాయం చేస్తున్న విద్యాలయాల వారు ప్రపంచంలోనే అత్యున్నత ప్రముఖ విశ్వ విద్యాలయాల తో అనుసంధానం కలిగి విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్ నేర్పించడం జరుగుతోందని తెలియజేశారు. వ్రాత పరీక్షలో పాస్ అయిన తరువాత మౌఖికపరీక్షలో విజయం సాధించేందుకు ఆంగ్ల భాషా పరిజ్ఞానం తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రపంచంలోని 195 దేశాలలో ఉద్యోగాలు పొందేందుకు సాఫ్ట్ స్కిల్స్ లో పరిజ్ఞానం ఉపయోగపడుతుందన్నారు. తమ కృషి ఫలితంగా రాష్ట్రం 13వ స్థానం నుండి రెండవ స్థానానికి చేరుకుందని చెప్పారు. విద్యా వ్యవస్థలో ఎన్నో సంస్కరణలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 93 డిగ్రీ కళాశాలలో రూసా 210 తరగతి గదులు 208 డిజిటల్ తరగతి గదులు నిర్మించామన్నారు. 52 కళాశాలల్లో సోలార్ ప్యానెల్స్, 56 కళాశాలల్లో బయోమెట్రిక్ హాజరు గురించి కోసం 343 యంత్రాలు, ఏపీ ఫైబర్ నెట్ సరఫరా చేస్తామని, కళాశాలలో కంప్యూటర్ క్లాస్ రూమ్స్, 37 కళాశాలల్లో సైంటిఫిక్ ల్యాబ్స్, 39 కాలేజీల్లో ఈ క్యాంపస్ మేనేజ్మెంట్ ఏర్పాటు చేశామన్నారు. 8 కొత్త మోడల్ డిగ్రీ కళాశాలలో మౌలిక వసతులు, ఇంకా వివిధ కళాశాలల్లో 165 తరగతి గదులు 17 సెమినార్ హాల్స్ 27 గ్రంథాలయాలు మొదలైన మౌలిక వసతులను కల్పిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో రూసా సహకారంతో 18,364 ముందు విద్యార్థులు ఇంటర్వ్యూకు వెళ్ళగా 6,049 ఎంపిక కాబడ్డారని చెప్పారు. తాము విడుదల చేసిన నిధులను రెండు సంవత్సరం లోగా ఖర్చు చేయాలని ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. తమల నిధులన్నీ విద్యా శాఖ అధీనంలో ని మౌలిక వసతుల కల్పన సంస్థల ద్వారా ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమా వేశంలో సెయింట్ జోసెఫ్ కాలేజీకి చెందిన వైస్ ప్రిన్సిపాల్ ఎస్.హేమ, రూసా కోఆర్డినేటర్ ఎం.సాయిలీల పాల్గొన్నారు.



రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

FINANCE
ఒన్లీ రిటైర్డ్ పెన్షనర్లకు మాత్రమే
రూ. 30వేల నుండి 3 లక్షల వరకు
విశాఖ నుండి విజయవాడ వరకు
మధ్యలో ఎక్కడైనా సరే స్పాట్ ఫైనాన్స్
(with A/c Pay) చేయబడును.
JK అసోసియేషన్ సర్వీసెస్
Govt. Reg. No. 136/2009 (నో బ్రోకర్స్)
93969 99669

## CHANGE OF NAME

I, MAHAVRATAYAJULA CHANDRA MOULL (Old name) S/o. M LAKSHMI NARASIMHAM, R/O. D.No-39-6-71/4/7,F-B5, Mourya chambers, Murali nagar, Visakhapatnam-530007. Changing my name from MAHAVRATAYAJULA CHANDRA MOULL (Old name) to MAHAVRATAYAJULA CHANDRA MOULI (NEW NAME), henceforth I am being called as MAHAVRATAYAJULA CHANDRA MOULI (NEW NAME) for all purposes.

## పాస్ పుస్తకము పోయినది

రెడ్డి అప్పారావు, S/o. సింహాచలం అను నేను 26.10.2019దీ. అనగా శనివారం పరవాడ సినిమా హాలు జంక్షన్ నుండి పరవాడ ఊరులోనికి వచ్చేటప్పుడు మార్గమధ్యలో నా పాస్ పుస్తకము నెం. 577, సర్వే నెం. 162/7, 162/9. 197/13 పడిపోయినది. ఇది దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు తెలియయగోరుతున్నాము.

రెడ్డి అప్పారావు
S/o. సింహాచలం
డోర్ నెం. 8-15
పరవాడ మండలం
పరవాడ గ్రామం
ఫోన్ నెం : 7396693828

## జనవరి 6న అప్పన్న ఉత్తర ద్వార దర్శనం

సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వారం దర్శనం శేష వాహనంపై వైకుంఠ వాసునిగా జనవరి 6 వ తేదీన భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు దేవ స్థానం ఈ ఓ ఎం.వెంక టేశ్వర్లు తెలియజేశారు. సింహగిరి పై స్వామి వారి కళ్యాణ మండపంలో వైది కులు వివిధ శాఖా అధి కారులుతో సమా వేశం ఏర్పాటు చేశారు. సమా వేశం అనంతరం మీడియా తో మాట్లాడుతూ ఈ ఉత్సవం జనవరి 6న లేదా 7న చేయాలా సందిగ్ధం నడుమ ప్రధాన అర్చకులు స్థానాచా ర్యులు ఇతర వైదిక సిబ్బంది తో చర్చించి చివరికి అన్ని దేవాలయాలు మాదిరి గానే 6వ తేదీన ఈ ఉత్సవం అంగరంగ వైభవంగా జరుపు తామని అందుకు సంబంధించి ఏర్పాట్ల పై ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్ వాటర్ మరియు వివిద శాఖా అధికారులు కు పలు సూచనలు సలహాలు చేశామని తెలిపారు. ఈ కార్య క్రమంలో దేవస్థానం వైధికులు అర్చకులు వివిధ శాఖా ఏఈఓ లు ఏ ఈ లు డీఈలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE VII ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE AT VISAKHAPATNAM
O.S 267/2017
And
In I.A.731/2017 in O.S.267/2017 also

**Between:**
Smt. Lalam Demudamma ...Plaintiff
Petitioner /plaintiff in I.A.731/2017
And
Sri Lalam Peda Appalaswamy and others ...Defendants

3. Sri Lalam China Satyam S/o Satyam, aged 48 years, House No.1-49, Lalam Koduru Village Rambilli Mandal, Visakhapatnam District.
3rd Defendant in the suit and 3rd respondent in the I.A.731/2017

4. Smt.Lalam Sandya w/o late RamBabu, Household duties, Hindu, aged 35 years, R/o Janguluru of Atchuthapuram Mandal, Visakhapatnam Dist.
4th Defendant in the suit and 4th respondent in the I.A.731/2017

6. Smt. Kundrupu Vijaya, w/o Raju, aged 34 years, House No.1-49, Lalam Koduru Village, Rambilli Mandal, Visakhapatnam District
6th Defendant in the suit and 6th respondent in the I.A.731/2017

7. Lalam Santhi D/o late Satyam, and grand daughter of D-1, aged 29 years, rest-do
7th Defendant in the suit and 7th respondent in the I.A.731/2017

9. Sri Lalam Sridhar, S/o. Lalam Peda Appala Swamy (D-1), Cultivation. Hindu, aged 44 years, House No.-60. Janguluru, Atchuthapuram Mandal of Visakhapatnam District..
9th Defendant in the suit and 9th respondent in the I.A.731/2017

11. Sri Panjam Ashok Kumar Reddy, S/o. Narayana Reddy, Business, Hindu, aged 45 years, R/o D.No.18-8-24G/201, Madhura Nagar, Ward No.-10, Tirupati, Chitturu District. 11
11th Defendant in the suit and 11th respondent in the 1.A.731/2017


14. Sri Ginjampalli Venkata Giri Prasad, S/o. late Sheshayya. Business. Plot No.201, Swathi Apartments, Beerappa Nagar, Uppal, Hyderabad City, State of Telangana.
14th Defendant in the suit and 14th respondent in the I.A.731/2017

Take notice that the above suit in I.A.731/2017 in O.S.267/2017, which are now pending on the file of the above said Honourable Court has been posted for your appearance on **Dt:07-01-2020.** You are hereby required to appear in the above Court on **Dt:7-1-2020 by 10.30 a.m.** without fail, either in person or through your duly authorised agent or Advocate, Failing which the case will be tried and decided setting you ex-parte. No further notice will be issued to you in this regard.

(A.V.S. BHAVANI PRASAD)
ADVOCATE FOR PLAINTIFF/PETITIONER
D.No.1-2-5, Gandhinagaram
Anakapalle-531001
Visakhapatnam Dist.

Place: Visakhapatnam.
Date: 13-12-2019

## బ్లూ ఫోర్స్ అప్రమత్తం ఉండాలి



నర్సీపట్నం : నర్సీపట్నంలో శాంతి భద్రతల పరిరక్షణకు బ్లూ ఫోర్స్ అప్రమత్తంగా ఉండాలని నర్సీపట్నం టౌన్ ఎస్సై టి.శ్రీను సూచించారు. బుధవారం టౌన్ స్టేషన్ ఆవరణలో బ్లూ ఫోర్స్ టీమ్‌కు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ తమకు కేటాయించిన ప్రాంతాల్లో గస్తీ ముమ్మరం చేయాలన్నారు. పాఠశాలలు, కళాశాలల వద్ద నిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు.

## క్రిస్మస్ వేడుకలలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



దేవరాపల్లి : మండల పాస్టర్స్ పెలోషిప్ ఆధ్వర్యంలో జరిగిన ఫ్యామిలీ క్రిస్మస్ వేడుకల్లో బుధవారం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరణ చేశారు. డాక్టర్ జి. టైటస్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో విశాఖపట్నం చెందిన అంత ర్జాతీయ యు.ప్రసంగీకులు రెవరెండ్ అరుణ్ పాల్, మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు, స్థానిక ఎస్ ఐ. పి. నరసింహమూర్తి, మొల్లి కృష్ణ మూర్తి, కె.కోటేశ్వరరావు మాష్టర్, మచ్చ రామారావు, సముద్రం తదితరులు పాల్గొన్నారు.




66వ వార్డు పద్మనాభనగర్ ఏరియా పొదుపు సంఘాలు 20వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సభ్యులు ఏర్పాటు చేసుకున్న సభలో పాల్గొన్న విశాఖ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యుడు పి.గణబాబు. ఈ సందర్భంగా పొదుపు సంఘం అభివృద్ధికి ఎంతో సహకరించిన గణబాబుని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సీవో సంతోష్, వార్డు టీడీపీ నాయకులు నందవరపు సోములు, బొడ్డేటి విజయ్, దాడి రమేష్, పెద్ద ఎత్తున డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: VISAKHAPATNAM
O.S. 512/2019

**Between:**
**State Bank of India, RACPC-II, situated at NAD Kotha Road. Visakhapatnam, represented by its Manager ...Plaintiff**
**And:**
**Shakthivel Karthik ...Defendant**

**Notice to Defendant**

To)
**Sri. Shaktivel Kartik Slo Nadar, D.No. 36-33-16/2/11 3rd Floor, Navya Residency Madhavadhara, VUDA Colony Visakhapatnam**

Take notice that the above named Plaintiff Bank filed the suit against both of you for recovery of **Rs.1,35,839/- (Rupees One Lakh Thirty Five Thousand and Eight Hundred and Thirty Nine only)** with interest and costs. The same is posted for your appearance before the captioned court on **21-01-2020 at 10.30 A.M.**, either in person or through an advocate. Failing which you will be set exparte and the matter will be decided in your absence on merits.

**A.PRASADA RAO** B.Com.,B.L
**Advocate**
Visakhapatnam **50-50-33/2/1, Beside Gurudwar,**
Date: 18-12-2019 **NH-5 Road, Visakhapatnam.**
**Cell: 9849121666**

IN THE HON'BLE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE AT : VISAKHAPATNAM
E.P.124/2019 in A.A.25/2013

Between :
M/s. Shriram City Union Finance Limited, Gajuwaka Branch, Visakhapatnam ...D.Hr
And
M. Krishna Rao and others ...J.Drs

**NOTICE UNDER ORDER 21 RULE 48 OF CPC**

To,
**J.Dr No.1:**
**Sri Madasi Krishna Rao,**
S/o. Lakshmana Rao,
F. No. 301, Parvathi Residence,
Sujatha Nagar, Visakhapatnam.

Take notice that the above named D.Hr company has instituted the above E.P against you for a sum of **Rs.3,11,041/-** with interest and costs. You are hereby summoned to appear in the above court in person or by a Pleader duly instructed and able to answer all material questions relating to the above E.P on **03-01-2020 at 10:30 A.M.** In default of your appearance on that day the E.P will be heard and determined in your absence.

**K.S.N. MURTHY**
Advocate
Gajuwaka, Visakhapatnam.

## భీమిలి ప్రాంతం విశేషాలు తెలపడానికి మన భీమిలి పత్రిక

భీమునిపట్నం : భీమిలి ప్రాంతంలో జరిగిన విశేషాలు ప్రజలకు తెలియచెప్పాలనే ఉద్దేశంతో మన భీమిలి పత్రిక స్థాపించినట్లు పత్రిక సిఇఓ కైతపల్లి శ్రీనివాస్ తెలిపారు. సంగివలస వెగ్గీ రెస్టారెంట్ లో స్థానిక విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడెక్కడో జరిగిన విశేషాలను పత్రికలలో చూసి తెలుసుకుంటున్నామని అయితే ఈ అభిప్రాయం తోనే మనం పుట్టిన గ్రామ విశేషాలు తెలియజేస్తూ ఒక పత్రిక ఉండాలనే ఉద్దేశంతో మన భీమిలి పత్రికను స్థాపించినట్లు తెలిపారు. హిందూ ధర్మ ప్రచార సమితి అధ్యక్షుడు మైలపల్లి షణ్ముఖరావు మాట్లాడుతూ భీమిలి ఎంతో ప్రసిద్ధి చెందిన ప్రాంతమని ,ఈ పత్రిక ద్వారా అలాంటి విషయాలను ప్రజలకు తెలపాలని కోరారు. మన భీమిలి పత్రిక ఎడిటర్ బసవకృష్ణమూర్తి మాట్లాడుతూ ముందుగా యూట్యూబ్ ద్వారా సమాచారం ప్రేక్షకులకు అందించినట్లు చెప్పారు. తరువాత ఒకపత్రిక ద్వారా ప్రజలకు విషయాలను తెల పాలని పత్రిక ను మొదలు పెట్టినట్లు చెప్పారు. ఈ పత్రిక వారం నకు ఒకసారి 16పేజీలతో వస్తుందని, ఇందులో ఈ ప్రాంతంలో సమాజసేవ చేసేవారి గురించి, క్రీడలలో రాణించిన వారి గురించి చారిత్రక సంఘటనల గురించి తదితర అంశాలపై ఈ పత్రిక ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక విలేకరులు పాల్గొన్నారు.

## నేడు క్రీస్తు జయంతి వేడుకలు

భీమునిపట్నం : స్థానిక రోమన్ క్యాథలిక్ చర్చి ఆధ్వర్యంలో ఈ రోజు సాయంత్రం స్థానిక గంటస్తంభం వద్ద క్రీస్తు జయంతి పరిచయవేదిక నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా జోనల్ కమిషనర్ సిహెచ్. గోవింద రావు సిఐ. జి.శ్రీనివాస్, విశ్రాంతి కమాండర్ కె. ఎస్. ఎన్. మూర్తి లు వాక్య సందేశాన్ని రెవరెండ్ ఎన్. సుధాకర్, డి సతా నియల్ లు అందిస్తారని తెలిపారు.

## ఈనెల 22న క్రిస్మస్ వేడుకలు

భీమునిపట్నం : ఈనెల 22న భీమిలి బీచ్ వద్ద ఉన్న జీసెస్ పార్క్ లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆర్గ నైజింగ్ కమిటీసభ్యులు తెలిపారు. ఆరోజు సాయంత్రం జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ప్రత్యేక అతిధులుగా మాజీమంత్రి ఆర్.ఎస్.డి.పి అప్పలనర్సింహరాజు,నియోజకవర్గ ఇన్ ఛార్జ్ ముత్తంశెట్టి మహేష్ లు హాజరవనున్నట్లు తెలిపారు.విశాఖ యూనియన్ చాపెల్ పాస్టర్ రాజేష్ పక్కి చక్కటి సందేశంను అంది స్తారని తెలిపారు.ఇందులో ఎంఎంజి డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్లు పాల్గొంటారని తెలిపారు.

## అశోక్ నగర్, విద్యుత్ నగర్‌లలో పారిశుద్ధ్య పనులు తనిఖీ



కాకినాడ : కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్.నాగ నరసింహారావు బుధవారం వారి బాహ్య విధులలో భాగంగా అశోక్ నగర్, విద్యుత్ నగర్‌లలో 14వ శానిటరీ సర్కిల్లో పారిశుధ్యం పనులను తనిఖీ చేసినారు. అదేవిధంగా ఆర్.ఎఫ్.ఐ.డి. ట్యాగ్లు ను ఇంటి ఇంటికి అమర్చు ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. అదేవిధంగా ప్రతిరోజు సదరు ట్యాగ్ స్కానింగ్ ప్రక్రి యను శానిటరీ ఇన్స్పెక్టర్ తన డివిజన్ నందు అన్ని ప్రాంతములలో పర్యటించి దగ్గర ఉండి పర్యవేక్షించ వలసినదిగా ఆదేశించినారు. అదే శానిటరీ సర్కిల్లో 261 మరియూ 286 వ మైక్రో పాకెట్లును పరిశీలించి ఆర్.ఎఫ్.ఐ.డి. ట్యాగ్లు ఇంటికి అమర్చు ప్రక్రియ చాలా మందకొడిగా సాగుతున్న విషయం గమనించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించినారు. ఈ పర్యటనలో సంభందిత సర్కిల్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఎం.సుబ్బారావు, శానిటరీ కార్యదర్శి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## తాణాంలో ఘనంగా దుర్గాభవాని పూజ

పూజలో పాల్గొన్న కన్నూరు వెంకటరమణ దంపతులు



పరవాడ : పరవాడ మండలము తాణాం గ్రామంలో దుర్గాభవాని పూజ అంగరంఘ వైభవంగా నిర్వహించారు. చూట్టూప్రకల పీఠంలో గల భవాని భక్తులు అందరూ ఈపూజలో పాల్గొన్నారు. దీనిలో భాగంగా అనకాపల్లి మార్కెట్ కమిటి మాజీ వైస్ ఛైర్మన్ కన్నూరు వెంకటరమణ, తాణాం ఎంపిటిసి సభ్యులు కన్నూరుదేవి దంపతులు దుర్గాభవాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో అదిక సంఖ్యలో భక్తులు, భవానిలు తదితరులు పాల్గొన్నారు.

## కొండపాలెంలో మేలుకొలుపు

చీడికాడ : సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ధనుర్మాస మేలుకొలుపు ఉత్సవాలు కొనసాగుతున్నాయి. బుధవారం తెల్లవారుజామున కొండపాలెంలో మండల కన్వీనర్ ముచ్చకర్ల వరహా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మేలుకొలుపు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. భక్తి గీతాలాపనలతో ఊరంతా తిరిగి స్థానిక రామాలయంలో పూజలు చేశారు. ప్రతి ఏటా ఈనెల రోజులు మండలంలోని వివిధ గ్రామాల్లో ధనుర్మాస మేలుకొలుపు నిర్వహిస్తారు. ప్రజలలో ఆధ్యాత్మిక చింతన పెంపొందించడం హిందూ మత ధర్మ పరిరక్షణకై మేలుకొలుపు నిర్వహిస్తామని నాగేశ్వరరావు తెలిపారు.

## సరికొత్త రియల్ ఎక్స్2 ప్రారంభం

విశాఖపట్నం: భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న స్మార్ట్ ఫోన్ బ్రాండ్ అయిన రియల్‌మీ అన్ని కొత్త శక్తివంతమైన స్మార్ట్‌ఫోన్ రియల్‌మీ ఎక్స్2ను విడుదల చేసింది. ఆండ్రాయిడ్ ది రియల్‌మీ బడ్స్ ఎయిర్ నిజమైన వైర్‌లెస్ ఇయర్‌ఫోన్‌లతో తన అనుబంధ పార్ట్ వీలియోను విస్తరించింది. యువత జీవితాన్ని మెరుగుపరిచే బలమైన ఉత్పత్తులను అందించే లక్ష్యంతో ఈ బ్రాండ్ ప్రాముఖ్య టెక్‌లైపు స్టీల్‌బ్రాండ్ కావడానికి ఈ ఉత్పత్తులు ఎంతగానో దోహదపడతాయి.

## పరవాడలో ఘనంగా రామ్మోహన్‌నాయుడు జన్మదిన వేడుకలు

పరవాడ : శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలను స్థానిక పరవాడ శ్రీలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ మరియు రామసేన అధ్యక్షులు కె.సోమునాయుడు ఆధ్వర్యంలో బుధవారము ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో సుమారు వంద మందికి రొట్టెలు, పండ్లను పంచి పెట్టారు. అనంతరము గొర్లివాని పాలెం గ్రామంలో గల పవర్ సిటీ కాలనీ లో సుమారు 50మొక్కలు నాటి నీరు పోశారు.ఈ కార్యక్రమంలో చుక్క గోపి, చుక్క రమేష్, బొద్దపు అయ్యబాబు, పైల జగదీష్, గండి వెంకటరావు, పోలిరెడ్డి వెంకటరావు, నాని,కోటి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన సంఘం ఆధ్వర్యములో రౌండ్ టేబుల్ సమావేశం




అనంతగిరి : గిరిజన సంఘం కార్యదర్శి సీవేరి కొండలరావు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం గిరిజన సంఘం కార్యాలయంలో జరిగింది వక్తలు మాట్లాడుతూ గిరిజనుల మనోభావాలను దెబ్బతీసే విధంగా హైకోర్టు కేసు వేసిన రొబి శంకరరావు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చెయలని 5వ షెడ్యూల్ ఏరియాలో 1/70 చట్టం పటిష్టంగా అమలు చేయాలని గిరిజనేతరులకు బినామీ గా లాడ్జి హొటల్ ఉన్న గిరిజనుల రేషన్ కార్డులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నేతలు మానిక్యం జేఈ పి రాంబాబు ఎస్ రాంబాబు యుటిఎఫ్ గిరిజన సంఘం మండల అధ్యక్షులు వెంకటరమణ మోస్య సుబ్బశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పోస్టుల భర్తీ వాయిదా

కోటవురట్ల : నర్సీపట్నం రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న నాలుగు ఐసిడిఎస్ ప్రాజెక్టులలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి చేపట్టిన ప్రక్రియను వాయిదా వేసినట్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సీతామహాలక్ష్మి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 6వ తేదీన జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం డివిజన్ పరిధిలో ఉన్న నర్సీపట్నం, కోటవురట్ల, రావికమతం, నక్కపల్లి ప్రాజెక్టుల పరిధిలో ఖాళీలను భర్తీ చేయాల్సి ఉందన్నారు. ఈ ప్రాజెక్టుల పరిధిలో గల 14 అంగన్వాడీ వర్కర్లు, 42 అంగన్వాడీ ఆయాలు, 2 మినీ అంగన్వాడీ వర్కర్ల పోస్టుల భర్తీకి ఇది వరకే దరఖాస్తులు ఆహ్వానిస్తూ అధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. ఇందుకు సంబంధించి మీ సేవా కేంద్రాలు, నెట్ సెంటర్లలో సంబంధిత వెబ్‌సైట్ పని చేయకపోవడంతో పలువురు అభ్యర్థులు అధికారులకు ఫిర్యాదు చేశారని, అందువల్ల పోస్టుల భర్తీ నోటిఫికేషన్‌ను తాత్కాలికంగా వాయిదా వేసినట్టు ఆమె తెలిపారు. మళ్లీ ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను తొందరలో విడుదల చేస్తామని ఆమె తెలిపారు.

# అభివృద్ధే ధ్యేయంగా విశాఖ డెయిరీ సేవలు

## చోడవరంలో పాడిరైతుల బీమా చెక్కుల పంపిణీలో ట్రస్టు సిఈవో ఆడారి ఆనందకుమార్



పాడిరైతులకు చెక్కులు పంపిణీ చేస్తున్న సిఈవో ఆడారి ఆనంద్‌కుమార్

చోడవరం : పాడిరైతుల అభివృద్ధే ధ్యేయంగా విశాఖ డెయిరీ సేవలు మరింత విస్తృతం చేయడం జరుగుతుందని ట్రస్టు సిఈవో ఆడారి ఆనందకుమార్ అన్నారు. చోడవరం పట్టణం లోని విశాఖ డెయిరీ జోనల్ కార్యాలయంలో బీమా చెక్కుల పంపిణీ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ కిమ్ ఐకాన్ హాస్పిటల్ సేవలు పాడి రైతులు మరింత వినియో గించుకునేలా చోడవరం జోనల్ కార్యాలయలో ప్రతి నెల ఒక రోజున డెయిరీ జనరల్ ఫిజిషియన్‌చే వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. అలాగే ఏడాదికి గేదె పాలు 3వేల లీటర్లు, ఆవుపాలు 5వేల లీటర్లు సరఫరా చేస్తున్న వారికి పశువుల షెడ్డులు ఏర్పాటుకు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం 35మందికి సుఖీభవ స్కీమ్ చెక్కులు 7 లక్షల 90వేలు, 25మంది సభ్యులకు 8 లక్షల 75 వేలు పశుబీమా చెక్కులను ఆనంద్‌కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డెయిరీ డైరెక్టర్లు దాడి గంగరాజు, గేదెల సత్యనారాయణ, శిరంరెడ్డి సూర్యనారాయణ, సుందరపు ఈశ్వర గంగాధర్, పినపోలు వెంకటేశ్వర్లు, చోడవరం యూనిట్ ఆఫీసర్ జి.రాము, పాల సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విద్యార్థులకు

## శిక్షణా తరగతులు ముగింపు



భీమునిపట్నం : తగరపువలస అవంతీ ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 16 నుంచి 18వ తేదీ వరకు రెండవ సంవత్సరం ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఆంధ్ర ప్రదేశ్ నైపుణ్య శిక్షణ సంస్థ ఏ పి ఎస్ ఎస్ డి సి వారిచే పి సి బి డిజైనింగ్ పై శిక్షణ తరగతులు నిర్వహించారు. దీని ద్వారా విద్యార్థులు సాఫ్ట్ వేర్ హార్డ్ వేర్ లలో కూడా డిజైన్ చేయడం నేర్చు కున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎన్.వి. గణేష్ తెలియజేశారు. ఈ కార్య క్రమంలో ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ వి.శివ భాస్కరరావు మాట్లాడుతూ ఈ మూడు రోజులు శిక్షణ ద్వారా విద్యార్థులలో సూక్ష్మ మరియు ప్రధాన ఎలక్ట్రానిక్స్ పరికరాలలో ఉపయోగించే (ఐ.సి) లు చిప్స్ తయారు చేయుట మరియు అది పని చేసే విధానం పై సంపూర్ణ నైపుణ్యాన్ని పొందారని, ఈ శిక్షణ లో పాల్గొన్న విద్యార్థులకు ఏ.పి.ఎస్.ఎస్.డి.సి వారు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సదస్సులో సీనియర్ టెక్నిషియన్ రవికుమార్ ఏ పీ ఎస్ ఎస్ డి సి విద్యార్థులకు వాటి పై సంపూర్ణ అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఎం ప్రియాంక ,మేనేజింగ్ డైరెక్టర్ ఐ. శ్రవణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ గణేష్, డైరెక్టర్ కె. చంద్రశేఖర్, ఎస్. రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# నరశింహ రాజపురం పంచాయితీలో నాటు తుపాకీతో వ్యక్తిని కాల్చి చంపిన వైనం



అనంతగిరి : అనంతగిరి మండలంలో గల నరసింహ రాజు పురం పంచాయతీ పరిధిలో గల మడ్డువలస గ్రామములో ఒక వ్యక్తిని నాటు తుపాకితో కాల్చి హత్య చేశారు మృతులు మృతుడు గాలి పర్తి సన్యాసిగా గుర్తించారు. సన్యాసిని అదే గ్రామానికి చెందిన వ్యక్తి పైదత్తి సన్యాసిరావు హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు.

అనంతగిరి పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జగన్మోహనరెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ చేనేత కార్మికుల ర్యాలీ




పెద్దాపురం : రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్.జగన్మోహనరెడ్డి, తన ప్రజా సంకల్ప పాదయాత్ర సమయంలో ప్రజా సమస్యలను గుర్తించి వారి భరోసా ఇచ్చిన నేపథ్యంలో భాగంగా బుధవారం పెద్దాపురంలో వైయఎస్ ఆర్‌సీపీ కో-ఆర్డినేటర్ దవులూరి దొర బాబు ఆధ్వర్యంలో పెద్దాపురం పట్టణ చేనేత కార్మికులు భారీ అభినందన ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా కో ఆర్డినేటరు దొరబాబు మాట్లా డుతూ మన ముఖ్య మంత్రి జగన్మోహనరెడ్డి తన పాద యాత్రలో ప్రజలకిచ్చిన హామీ ప్రకారం, మాట తప్పని, మడమ తిప్పని విధంగా చేనేత కార్మికులకు రూ.24వేలు లబ్ధి చేకూర్చే విధంగా చర్యలు తీసుకున్నారని దొరబాబు అన్నారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి రుణమాఫీ చేశారని, మన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి చేనేత కార్మికులకు భరోసా ప్రకటించినందుకు దొరబాబు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పెద్దాపురం-సామర్లకోట మున్సిపాలిటీలలో పార్టీ విజయం సాధించి, వైయస్ఆర్ జెండా ఎగుర వేయాలని కార్యకర్తలను దొరబాబు కోరారు. ఆప్‌కో మాజీ డైరెక్టర్ ముప్పన వీర్రాజు మాట్లాడుతూ అనంతపురం జిల్లా ధర్మవరంలో ఈనెల 21వతేదీన జరగనున్న రాష్ట్రస్థాయి, డా.వైయస్ఆర్ నేతన్న నేస్తం పథకంను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించనున్నదని వీరబాబు తెలిపారు. అందులో భాగంగా మగ్గం కలిగిన ప్రతి చేనేత కార్మికుడికి, డా.వైయస్ఆర్ నేతన్న నేస్తం పథకం ద్వారా రూ.24,000-00లు లబ్ధి చేకూరనున్నదని ముప్పన వీర్రాజు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక చేనేత కార్మికులతో పట్టణంలో ముఖ్యమంత్రికి అభినందనలు తెలుపుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కో ఆర్డినేటరు దవులూరి దొర బాబు, ముప్పన వీర్రాజు, కనకాల సుబ్రహ్మణ్యం, నెక్కంటి సాయి, జానీ, కాపుగంటి కామేశ్వరరావు, మామిడి ఈశ్వరరావు, చలం, రాజశేఖర్, వాసంశెట్టి గంగ, జయ, భారీగా తరలివచ్చిన చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్ సర్వేలు నిలుపుదల చేయాలి




అనంతగిరి : అనంతగిరి మండలం పెద్దకోట పంచాయతీ కుడియ గ్రామంలో అక్రమ మైనింగ్ సర్వేలు అనుమతులు ఆపాలని మైనింగ్ మాఫియాను తరిమికొట్టాలని సిపిఎం ఆధ్వర్యాన కుడియ గ్రామంలో ధర్నా కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో కుడియా గ్రామస్తులు మాట్లాడుతూ ఇప్పటికే త్రాగునీరు లేక చాలా ఇబ్బందులు పడు.తున్నామని మైనింగ్ త్రవ్విపట్లయిన మేము గ్రామాలు వదిలి వెళ్లిపోవలసి వస్తుందని, గ్రామస్తులు తెలిపారు ఈ కార్య క్రమంలో ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు డి.గంగరాజు మరియు కుడియబిలకంభ రేగులపాలేం గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# చోడవరంలో ఘోరరోడ్డు ప్రమాదం

## - ద్విచక్ర వాహనంను ఢీకొన్న ఆర్‌టిసి - మహిళ మృతి



భార్య మృతితో విలపిస్తున్న భర్త కోనేటి జగదీష్, కుమార్తె




ప్రమాదంలో మృతి చెందిన కోనేటి నూకరత్నం

చోడవరం : చోడవరం-అనకాపల్లి ప్రధాన రహదారి శేషు పెట్రోల్ బంక్ సమీపంలో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ముందుగా వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ 300ఎం మెట్రో బస్ ఢీకొనడంతో మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామానికి చెందిన మహిళ కె.నూకరత్నం(35) అక్కడికక్కడే మృతి చెందింది. మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో లంకెలపాలెంలో బంధువుల ఇంటికి కర్మకు వెళ్ళి తమ స్వగ్రామనకు భర్త కోనేటి జగదీష్, కుమార్తెతో కలిసి చోడవరం వైపు వస్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. చోడవరం పోలీసులు ఘటనా స్థలంనకుచేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# తురకబడిలో సచివాలయం ఏర్పాటు నిర్ణయం విరమించుకోవాలి



మున్సిపల్ అధికారులతో మాట్లాడుతున్న దృశ్యం

నర్సీపట్నం : తురకబడిలో సచివాలయం ఏర్పాటు నిర్ణయం విరమించుకోవాలని కోరుతూ పాఠశాల కమిటీ చైర్మన్ బి.నాగరాజు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ పాఠ శాలలో సచివాలయం ఏర్పాటు వల్ల విద్యార్థులకు ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. తరచూ వచ్చి పోయే వాళ్లతో విద్యార్థుల దృష్టి మల్లే ప్రమాదం ఉందన్నారు. కావున ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఎస్.రమణ, స్కూల్ కమిటీ సభ్యులు దేవి, సాయిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ల కోత..అమ్మఒడి పథకానికి రేషన్‌కార్డు మినహాయింపు ఇవ్వాలి

## జనసేన నియోజకవర్గ నాయకులు సూర్యచంద్ర



మాట్లాడుతున్న సూర్యచంద్ర

నాతవరం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన నవశకం సర్వేలో పింఛన్ల కోత, అమ్మఒడి పథకానికి సంబంధించి రేషన్ కార్డు మినహాయింపు ఇవ్వాలని జనసేన నర్సీపట్నం నియోజకవర్గ నాయకులు రాజాన వీర సూర్యచంద్ర డిమాండ్ చేశారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వివిధ కారణాల వలన ఎన్నికలకు ముందు ఎన్నో రేషన్ కార్డులు కోల్పోయిన వారు వాటిని పునరుద్దరించుకోవడానికి చాలా అవాంతరాలు ఎదురయ్యారన్నారు. అలాగే గడిచిన సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైందని, నేటి వరకు కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకొనే అవకాశం లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వం ఇప్పుడు కార్డుల దరఖాస్తులు అనుమతించినా కూడా అమ్మఒడి పథకానికి కొంత మంది రేషన్ కార్డు యాక్టివ్‌గా ఉండకపోవడం వలన అర్హత సాధించలేక పోయారన్నారు. రేషన్ కార్డు లేదు అనే కారణంతో కొన్ని అమ్మఒడి దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యా యన్నారు. రేషన్ కార్డు లేదంటే మాత్రాన మిగిలిన అర్హతలు అన్నీ ఉన్న విద్యార్థులకు అమ్మఒడి పథకం వర్తించదా అని ప్రశ్నించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి రేషన్ కార్డుతో సంబంధం లేకుండా అమ్మఒడి పథకం అర్హులైన వారికి అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెల్ల రేషన్ కార్డుదారులే చాలా వరకు ఇన్ యాక్టివ్ అయ్యారని, వారి పిల్లలు అర్హత సాధించలేకపోయారన్నారు. ప్రభుత్వ అధికారులు ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని గడువు ముగిసే లోపు మిగతా వారిని చేర్చమని డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఒకే కుటుంబంలో ఇద్దరు ముగ్గురు వికలాంగులు ఉన్నా వారందరికి పింఛన్లు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఊడి చక్రవర్తి, ఎం.భాస్కర్ పాల్గొన్నారు.

# ధనుర్మాస-దశావతార మహోత్సవాలు ప్రారంభం



మత్స్యావతారము సత్యనారాయణస్వామి

నర్సీపట్నం : ఉత్తరవాహిని తీరంలో గల శ్రీసత్యనారాయణ స్వామి వారి దేవాలయంలో బుధవారం ధనుర్మా సోత్సవాలలో భాగంగా మొదటిరోజు శ్రీ మత్స్యావతారము శ్రీ సత్య నారాయణ స్వామివారికి అలంకారం చేయడం జరిగింది. బుధవారం ఉభయదాతలుగా దేవాలయ చైర్మన్ శెట్టి మోహనబాబు, మెట్ట ప్రభాకర్ దంపతులు పాల్గొన్నారు. వారిచే ఆలయ ప్రధానార్చకులు పెరివిల్లి రామం శ్రీ విష్ణు సహస్రనామము, మత్స్య అష్టోత్తరములతో అర్చన చేయించారు.

ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారు శ్రీమాన్ రేజేటి ఆదిశేషు పాల్గొన్నారు.

ఈ అవతారంలో గురువారం వరకూ శ్రీస్వామి వారు దర్శనమిస్తారని తరువాత కూర్మావతార అలంకరణ జరుగు తుందని తెలియజేశారు.

## పాఠశాలల్లో వృత్తివిద్యా కోర్సులకు
# ఐఎల్ఎఫ్ఎస్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఒప్పందం



యానాం : యానాంలోని ఐదు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో వృత్తివిద్యా కోర్సులు ప్రారంభించడానికి ఐఎల్ ఎస్ఎస్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ (వొకేషనల్ ట్రైనింగ్ పార్టనర్ గా) సమగ్ర శిక్ష డిస్టిక్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ శివరాజ్ మీనా ప్రాంతీయ పరిపాలనాధికారి గారితో ఒప్పందం చేసుకోవడం జరిగింది. దీనికి సంబంధించి బుధవారం ప్రాంతీయ పరిపాలనా ధికారి కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రాంతీయ పరిపాలనాధికారి శివరాజ్ మీనా, ఐఎల్ ఎస్ఎస్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్, విజయవాడ రిజనల్ హెడ్ ఆర్. పురుషోత్తం గారుచే ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్ చార్జ్ విద్యాశాఖాధికారి పంపన ప్రవీన్, సమగ్ర శిక్షా అభియాన్ ఎడిపిసి కమిడి ప్రభాకరరావు, పిల్లి రుద్రరామ్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు. ఐఎల్ ఎస్ఎస్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ రిజనల్ హెడ్ మాట్లాడుతూ ఈ నెల ఈ క్రింది పాఠశాలల్లో నిర్వహించు కోర్సులకు గాను 1. కమలా నెహ్రూ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, యానాం : బ్యూటీ వెల్‌నెస్ కోర్సు 2. మహాత్మాగాంధీ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, యానాం : మల్టీ స్కిల్ ఫౌండేషన్ కోర్సు 3. పెరుంతలైవార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గిరియాంపేట : మల్టీ స్కిల్ ఫౌండేషన్ కోర్సు 4. ఎస్.కె.ఎస్.పి.వి.ఆర్.ఎన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కనకాలపేట: బ్యూటీ వెల్‌నెస్ కోర్సు 5. రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఇంగ్లీషు మీడియం పాఠశాల, యానాం : మల్టీ స్కిల్ ఫౌండేషన్ కోర్సు ఈ క్రింది అర్హతలు కల్గిన అభ్యర్థులు ఈ నెల 26.12.2019 గురువారం ఉదయం 9.00 గంటలకు కమలా నెహ్రూ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, యానాం నందు జరుగు ఎంపిక పరీక్షకు హాజరు కావలెను. బ్యూటీ వెల్నెస్ కోర్సుకు బ్యూటీ వెల్‌నెస్ లో డిగ్రీ లేదా ప్రముఖ బ్యూటీ క్లినిక్స్ నందు 3 సంవత్సరాల అనుభవం మల్టీ స్కిల్ ఫౌండేషన్ కోర్సు కు బి.టెక్ ఇంజనీరింగ్ లో ఇఇఇ లేదా ఇసిఇలో ఉతీర్ణత మరియు రెండు సంవత్సరాల అనుభవం కల్గి ఉండాలి. ఆసక్తి గల అభ్యర్థులు ఇతర వివరములకు కమలా నెహ్రూ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న సమగ్ర శిక్షా అభియాన్ ఆఫీసు నందు సంప్రదించగలరు.

# పరవాడలో మేలుకొలుపు కార్యక్రమం ప్రారంభం



పరవాడ : మండల కేంద్రమైన పరవాడలో సమర సేవ సమితి ఆధ్వ ర్యంలో ధనుర్మాసం సందర్భంగా నగర సంకీర్తన కార్య క్రమంలో భాగంగా బుధ వారము నుంచి భోగి పండుగ వరకు రోజూ తెల్లవారు జామున 5 గంటల నుంచి సీతారాములను పల్లకిలో రామాలయం వద్ద నుంచి భక్తుల భజనలతో గ్రామ పుర వీధుల్లో మేలుకొలుపు కార్య క్రమాన్ని సంప్రదాయ బద్ధంగా నిర్వహిస్తామని సమర సేవ సమితి తెలిపింది. ఈ కార్య క్రమం బుధవారము నుంచి ప్రారంభ మయ్యింది. దీంట్లో భాగంగా గ్రామ పురవీధుల్లో భక్తులు భజనలతో మేలుకొలుపు కార్యక్రమాన్ని సంప్రదాయ బద్ధంగా నిర్వ హించారు.

ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చుక్క సన్యాసిరావు, పిఎమ్‌సి ఛైర్మన్ పైల హరీష్, రెడ్డి రమణమ్మ, వానపల్లి సూరిబాబు, టి.నవీన్, వానపల్లి అప్పలరాజు, సిద్ధనాతి దేముడు, ద్వారపూడి శ్రీనివాసరావు, కంకటాల సత్యవతి, పైల కుమారి, ఎస్.భద్రావతి భక్తులు మరియు సమరసేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలిండియా పోలీస్ లాన్‌టెన్నిస్ ఛాంపియన్‌షిప్ లోగో విడుదల




విశాఖ సిటీః ఆలిండియా పోలీస్ లాన్‌టెన్నిస్ ఛాంపియన్‌షిప్-2019 విశాఖ నగరంలో ఈ నెల తేది 19 నుండి 22 వరకూ జరగనుంది. ఈ క్రీడల నందు దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన పోలీసు క్రీడాకారులు పాల్గొనున్నారు. విశాఖ నగరంలో ప్రతిష్టాత్మకముగా నిర్వహించబోయే ఈ క్రీడల సంబంధించి ఈ రోజు నగరములోని వాల్టైర్ క్లబ్ సమావేశమందిరములో టీం మేనేజర్లు సమావేశమయ్యారు , ముందుగా లైవ్ వీడియో ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డి.జి.పి. దామోదర్ గౌతమ్ సవాంగ్, ఆలిండియా పోలీస్ లాన్‌టెన్నిస్ ఛాంపియన్‌షిప్-2019 యొక్క లోగోను విడుదల చేశారు, అనంతరం ఈ క్రీడల బ్రౌచర్లను ఏ.డి.జి.పి (స్పోర్ట్) ఎన్.శ్రీధర్ రావుతో పాటు నగర పోలీస్ కమీషనర్ ఆర్.కే.మీనా, ఇతర అధికారులతో కలిసి విడుదల చేసారు . చివరగా టీం మేనేజర్లు మరియు కండక్టింగ్ ఆఫీసర్స్ సమక్షంలో డ్రా నిర్వహించి పోటీదారులను ఎంపిక చేశారు.

# జిల్లాలో ప్రభుత్వ భూముల సర్వేకు ఏర్పాట్లు
## జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి



విశాఖపట్నం : జిల్లాలో ప్రభుత్వ భూముల సర్వేకు 29 బృందాలను ఏర్పాటు చేసామని, నేటినుంచి 5 రోజుల పాటు 5,000 ఎకరాల ప్రభుత్వ భూమిని సర్వే చేస్తారని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో రెవెన్యూ, సర్వే , వ్యవసాయ, ఉద్యానవన, అటవీ శాఖల అధికారులతో ఆయన ల్యాండ్ పూలింగ్ పై సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలలో భాగంగా పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని సంబంధిత శాఖల అధికారులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేయాలని తెలిపారు. ఇందులో భాగంగా క్షేత్రస్థాయిలో ప్రభుత్వ భూముల వాస్తవ పరిస్థితులను నమోదు చేయడానికై ఈ బృందాలు రేపటి నుంచి వారికి కేటాయించిన గ్రామాలలో సర్వే

నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి బృందంలోనూ రెవెన్యూ శాఖ నుంచి డిప్యూటీ తహసీల్దారు, వీఆర్వో, సర్వే శాఖ నుంచి సర్వేయర్ వ్యవసాయ శాఖ అధికారి, ఉద్యానవన శాఖ అధికారి, అటవీ శాఖ అధికారి ఉంటారని, అవసరాన్ని బట్టి ఇంజనీరింగ్ శాఖ అధికారులు కూడా వారితో కలిసి పాల్గొంటారని తెలిపారు. ఈ సర్వేను వీడియోగ్రాఫర్ రికార్డ్ చేస్తారని తెలిపారు. ప్రతి మండలంలోనూ ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు ఈ ల్యాండ్ ఆడిట్ సర్వే నిర్వహించేలా ఈ బృందాలకు తహసీల్దార్లు మార్గదర్శకత్వం వహించాలని తెలిపారు. ఈ సర్వేలో అసైన్ మెంట్ దారుల వివరాలు, లేదా ఆక్రమణ దారుల వివరాలు, ఆ భూమిలో వేసిన పంట, చెట్ల వివరాలు నమోదు చేస్తారని తెలిపారు.



శ్రీకాకుళం : శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు పుట్టిన రోజును పురస్కరించుకొని బలగ ప్రాంతంలో ఉన్న అమ్మ ఫౌండేషన్‌లో ఉన్న 32 మంది అనాధపిల్లలకు నూతన వస్త్రాలను మిషన్ 2022 ప్రతినిధులు పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోనే కాకుండా రాష్టంలో ,దేశంలో యూత్ కి ఐకాన్ గా నిలిచిన యువ నాయకుడు కింజరాపు రామ్మోహన్ నాయుడు నాయకత్వాన్ని బలపరిచేందుకు మేము సైతం సిద్ధమంటూ నిర్వాహకులు తెలిపారు.

# ఈనెల 22న వుడా గ్రౌండ్‌లో బాడీ బిల్డింగ్ పోటీలు..

కంచరపాలెం : ఈనెల 22 వుడా గ్రౌండ్స్ లో బాడీ బిల్డింగ్ పోటీలను నిర్వహిస్తున్నట్టు అధ్యక్ష కార్యదర్శులు కె ఎస్ వి ఎన్ రావు, జి ఎస్ రెడ్డి సంయుక్తంగా తెలిపారు. విశాఖ ఓపెన్ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ నేతృత్వంలో జరిగే ఈ పోటీలను ఫస్ట్ జోనల్ లెవెల్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్ షిప్, మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ కాంపిటేషన్, మిస్టర్ సేక్ ఫిట్నెస్ జిమ్, వై ఆనంద్ నిర్వహణలో జరగనున్న ట్టు బుధవారం సాయంత్రం నగరంలోని సంఘం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు వెల్లడించారు. శ్రీహరిపురం కోరమండల్ గేటు ఎదురుగా వుడా గ్రౌండ్స్లో ఈ నెల 22న సాయంత్రం 6 గంటలకు జరగనున్న టు వారు తెలియజేశారు. ఈ పోటీలకు విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నుండే కాకుండా తూర్పు గోదావరి జిల్లాకు చెందిన 150 టీములు పాల్గొననున్నట్లు తెలిపారు. పోటీలకు సంబంధించి క్రీడాకారుల బరువు అదే రోజు మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు శ్రీహరిపురం లోని షేక్ ఫిట్నెస్ జిమ్ నందు నిర్వహించబడును అన్నారు. కాబట్టి బాడీబిల్డర్స్, క్రీడా అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ప్రకటనలో విజ్ఞప్తి చేశారు..




*తాడేపల్లి లో మాల కార్పొరేషన్ ఛైర్మెన్ గా నియమితులైన పెదపాటి అమ్మాజీ గారిని కలసిన విశాఖ పార్లమెంట్ రాజ సెల్ అధ్యక్షుడు రెయ్యి వెంకట రమణ మరియు బి.నరసింగరావు, డాక్టర్ యు.వి. రమణ , ch. సూరిబాబు,సూర్యనారాయణ,అప్పలరాజు లు కలసి అభినందలు తెలిపారు.*

## విశాఖపట్నం ఎగ్జిక్యూటివ్ రాజధానిగా ప్రకటించినందుకు
# హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం




విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్. జగన్‌మోహన్ రెడ్డి విశాఖపట్నాన్ని ఎగ్జిక్యూటివ్ రాజధానిగా ప్రకటించడాన్ని హర్షం వ్యక్తం చేస్తూ వై.యస్.ఆర్. స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆంధ్రాయూనివర్సిటీ మెయిన్‌గేట్ వద్ద ముఖ్యమంత్రివర్యులు వై.యస్. జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది.

అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు బి.కాంతారావు మాట్లాడుతూ పరిపాలనా వికేంద్రీకరణ వలన రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు సమన్యాయం జరిగి రాష్ట్ర త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని అన్నారు. విశాఖపట్నాన్ని ఎగ్జిక్యూటివ్ రాజధానిగా ప్రకటించడం వలన వెనుకబడిన ఉత్తరాంధ్ర ప్రాంతానికి ఉపాధి అవకాశాలు వస్తాయి. గతంలో ఉత్తరాంధ్ర ప్రాంతం నుండి ఉపాధి అవకాశాలు కోసం బెంగుళూరు, చెన్నై, ముంబాయి, కలకత్తా, ఢిల్లీ, హైదరాబాద్‌కి వలస వెళ్లిపోయారు. అటువంటి పరిస్థితి లేకుండా స్థానికంగానే ఉపాధి అవకాశాలు వస్తాయి. గతంలో ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్ ఉండేది అభివృద్ధి అంతా హైదరాబాద్‌లోనే జరిగింది. దానిమూలంగా అనేక మంది ఇబ్బందిపడ్డారు. ఆ ఇబ్బందులు రాకుండా భవిష్యత్ తరాలకు విభజన వాదం రాకుండా ముందుచూపుతో ఆంధ్రప్రదేశ్‌లో వికేంద్రీకరణకు శ్రీకారం చుట్టారు. విశాఖపట్నం ఎగ్జిక్యూటివ్ రాజధానికి అనుకూలమైన ప్రాంతం ఎందుకనగా ఎయిర్‌పోర్ట్, రైల్వే రవాణా, రోడ్డు రవాణా, జల రవాణా అన్ని సౌకర్యాలు ఉన్నాయి. కాబట్టి ఎగ్జిక్యూటివ్ రాజధానికి అనుకూల పరిస్థితులు ఉన్నాయి. ఉత్తరాంధ్ర అభివృద్ధే ధ్యేయంగా జరిగిన ఎగ్జిక్యూటివ్ రాజధానికి ప్రకటనను ఉత్తరాంధ్రప్రజలు సంపూరణ మద్ధతు వై.యస్. జగన్‌మోహన్ రెడ్డి గారికి ప్రకటించారు.

ఈ కార్యక్రమములో వై.యస్.ఆర్. సి.పి. విద్యార్థి విభాగం విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు బి.కాంతారావు, ఏయూ అధ్యక్షులు బి. మోహన్‌బాబు, రాష్ట్ర అధ్యక్షులు ఎమ్.కళ్యాణ్, బి.జోగారావు, విద్యార్థి నాయుకులు కె.వెంకటేష్, రంజీత్, భరత్, లక్ష్మణ్ రాజేష్, పవన్, సంజయ్‌బాబు, విజయకృష్ణ, పృధ్వీ, శివ, విజయ్, నాగరాజు, మణికంట, హరీష్, సత్య, నవీన్‌దాస్, ఆదర్స్ తదితరులు పాల్గోన్నారు.

# జీవో 142 సవరించాలి




కాకినాడ : ప్రత్రికల మనుగడ ప్రశ్నార్ధకంగా మారన్ను జీవో 142ను సవరించాలని చిన్న మద్య తరగతి దినపత్రికల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు.ఈసందర్భంగా ఆసంఘ అధ్యక్ష,కార్యదర్శులు రాయవరపు ప్రభాకర్,పిచ్చుక రఘురామ్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో142ను సవరించాలని, గతంలో మాదిరిగా అక్రిడిటేషన్‌లు మంజూరు చేయాల అన్నారు.జీవో 142 వలన చిన్న,మధ్య తరగతి పత్రికల మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదముందన్నారు. ఎన్‌పానల్‌మెంట్,జీఎస్టీ నుండి చిన్న,మద్యతరగతి పత్రికలకు మినహాయింపు ఇవ్వాలన్నారు. గతంలో మాదిరిగా డమ్మీసైజు 4పేజీలను అనుమతించాలని,అర్హులైన ప్రతి ఒక్కరికీ అక్రిడిటేషన్‌లు మంజూరు చేయాలన్నారు. అనంతరం కలెక్టరేట్ నుండి సమాచార పౌరసంబంధశాఖ ఉపసంచాలకు కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్ళి డిడి మనోరంజన్‌కు వినతి పత్రం అందజేసారు.ఈ కార్యక్రమంలో దుర్గారావు,సూరిబాబు,రమేష్ బాబు, ఆర్‌విటి.సత్యనారాయణ,సుకుమార్ కాశి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూఆక్రమణలపై సమగ్ర విచారణ జరగాలి



తాడేపల్లిః చంద్రబాబు హయాంలో భూ అక్రమాలపై సమగ్రవిచారణ జరగాలి. -రాజధానిలో ఇన్ సైడర్ ట్రేడింగ్ జరిగింది. అయితే విచిత్రంగా టిడిపి ఎంఎల్ ఏలు మీకు దమ్ముంటే మా తప్పులను నిరూపించండి అంటూ మాట్లాడుతున్నారు. -తప్పును సమర్ధించడం కూడా తప్పు చేయడం లాంటిదే. -గత ఐదేళ్లు చంద్రబాబు రాజధానిని అభివృద్ధి చేయలేదు.వ్యాపారం చేశారు. నిన్న జగన్ గారి ప్రకటన తర్వాత అందరూ గొంతు చించుకుని గగ్గోలు పెడుతున్నారు. -చంద్రబాబు రియల్ ఎస్టేట్ వ్యాపారిలా మాట్లాడుతున్నారు. -శ్రీకాకుళంజిల్లాను నేనే అభివృద్ధి చేశానని చంద్రబాబు అసెంబ్లీలో చెప్పారు. -మీ ముఖ్యమంత్రి పదవి కాలంలో విశాఖ,విజయనగరం,శ్రీకాకుళం జిల్లాల ప్రజలకు మీరే చేశారో చెప్పండి. -మేం గట్టిగా చెప్పగలం ,వైయస్ హయాంలో ఏం అభివృద్ధి కార్యక్రమాలుజరిగాయో చెప్పగలం. -రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలనేదే ముఖ్యమంత్రి జగన్ గారి లక్ష్యం. -బిసిఎస్సిఎస్టిమైనారిటిలకు పదవులు ఇవ్వడం గౌరవించడం అనేది జగన్ గారు చేసి చూపారు.-రాజధాని నిర్మాణంలో సైతం వారి మాటలను పరిగణనలోనికి తీసుకున్నట్లు అర్ధమవుతుంది. -చంద్రబాబు రూపొందించిన ఎకనమిక్ సర్వేలో సైతం విజయనగరం శ్రీకాకుళం జిల్లాలు చివరిర్యాంకులలో ఉన్నాయి. -జగన్ మూడు రాజధానులను ప్రతిపాదించారు. ఎక్స్ పర్ట్ కమిటి త్వరలో రిపోర్ట్ వస్తుంది.కమిటి రిపోర్ట్ వచ్చాక అందరికి నచ్చేలా నిర్ణయాలు ఉంటాయని తెలిపారు. -మేం అయితే మా విశాఖలో ఎగ్జిక్యూటివ్ కేపిటల్ పెట్టడం ఉత్తరాంధ్ర ప్రజలకు వర్రపదాయనిగా ఉంటుంది. కర్నూలు పార్టీ ఎంఎల్ ఏ హఫీజ్ ఖాన్ ప్రెస్ మీట్ బ్రేకింగ్స్ ... రాజధాని అభివృద్ధిలో వికేంద్రీకరణ ఉండాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు. -సమైక్యాంధ్ర కావాలని కోరుకుంటున్నప్పుడు కర్నూలు నగరంలో 365 రోజులు ధర్నాలు, నిరసనలు, దీక్షలలో లక్షలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. -హైద్రాబాద్ మన నుంచి విడిపోతుందనే బాధలో అలా పాల్గొన్నారు. ఏపి, తెలంగాణా కలసి ఉండాలనే ప్రతిపాదన వచ్చినప్పుడు త్యాగం చేసి ఒప్పుకున్నారు. -80ఏళ్ల క్రితం శ్రీ భాగ్ ఒప్పందం రాయలసీమ,కోస్తా పెద్ద మనుషుల మధ్య జరిగింది. ఆంధ్ర రాష్టనికి మొదటి రాజధాని కర్నూలు.. -తెలుగు ప్రజలకు రాజధాని కోసం కర్నూలను రాజధానిగా వదిలేసి కున్నామన్నారు.

# విశాఖపట్నం వన్డే మనదే



విశాఖపట్నం : మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా ఇక్కడి వైఎస్ రాజశేఖర్ రెడ్డి స్టేడియం వేదికగా వెస్టిండీస్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో టీం ఇండియా ఘన విజయం సాధించింది. అటు బ్యాటింగ్‌లో.. ఇటు బౌలింగ్‌లో అద్భుత ప్రదర్శన చేసి.. సిరీస్‌ను 1-1గా సమం చేసింది. యువ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ హ్యాట్రిక్, షమీ కట్టుదిట్టమైన బౌలింగ్‌తో జట్టు విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకోవడంతో తొలుత బ్యాటింగ్‌కు దిగిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 387 పరుగులు చేసింది. భారత్ బ్యాటింగ్‌లో రోహిత్ శర్మ 159, కేఎల్ రాహుల్ 102, శ్రేయస్ అయ్యర్ 53, రిషబ్ పంత్ 39, కేదార్ జాదవ్ 16 పరుగులు చేశారు.

ఆ తర్వాత లక్ష్య చేధన ప్రారంభించిన విండీస్ ఓపెనర్లు నిలకడగా బ్యాటింగ్ చేస్తూ వచ్చారు. అయితే శార్ధూల్ ఠాకూర్ వేసిన 11వ ఓవర్‌లో వెస్టిండీస్‌కు షాక్ తగిలింది. ఈ ఓవర్ చివరి బంతికి ఎవిన్ లివీస్(30) శ్రేయస్ అయ్యర్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. ఆ వెనువెంటనే వెస్టిండీస్ మరో రెండు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో కష్టాల్లోపడ్డ జట్టుకు హోప్, పూరన్‌ల జోడీ అండగా నిలిచింది. వీరిద్దరు కలిసి నాలుగో వికెట్‌కి 106 పరుగులు జోడించారు. ఈ క్రమంలో ఇరువురు అర్ధశతకాలు నమోదు చేశారు. అయితే షమీ వేసిన 30వ ఓవర్ రెండో బంతికి పూరన్(75) కుల్దీప్ యాదవ్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. ఆ తర్వాతి బంతికే వెస్టిండీస్ కెప్టెన్ కీరన్ పొలార్డ్(0) కీపర్ రిషబ్ పంత్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అనంతరం కుల్దీప్ యాదవ్ వెస్టిండీస్‌కి ఝలక్ ఇచ్చాడు. కుల్దీప్ యాదవ్ వేసిన 33వ ఓవర్‌లో అతను హ్యాట్రిక్ సాధించాడు. తొలుత క్రీజ్ వద్ద స్థిరపడ్డ షాయ్ హోప్(78)ని పెవిలియన్ పంపిన కుల్దీప్. ఆ తర్వాత వరుస బంతుల్లో జేసన్ హోల్డర్, అల్జరీ జోసెఫ్‌లను డ్రెస్సింగ్ రూం బాటపట్టించాడు. ఈ క్రమంలో అంతర్జాతీయ క్రికెట్‌లో రెండు హ్యాట్రిక్‌లు సాధించిన తొలి బౌలర్‌గా అతను రికార్డు సృష్టించాడు. ఈ క్రమంలో బ్యాటింగ్‌కి వచ్చి ఇద్దరు కొత్త ఆటగాళ్లు కీమో పాల్, ఖారీ పైర్రీ స్కోర్ బోర్డును పరుగు పెట్టించే ప్రయత్నం చేశారు. వికెట్ కాపాడుకుంటూ.. మైదానంలో బౌండరీల వర్షం కురిపించారు. వీరిద్దరు కలిసి 9వ వికెట్‌కి 50 పరుగుల భాగస్వామ్యం కూడా జోడించారు. అయితే ఈ భాగస్వామ్యాన్ని రవీంద్ర జడేజా విడగొట్టాడు. జడేజా వేసిన 41వ ఓవర్ ఐదో బంతికి భారీ షాట్‌కు ప్రయత్నించి.. పైర్రీ(21).. కోహ్లీకి క్యాచ్ ఇచ్చి పెవిలియన్ బాటపట్టాడు.




ఇక 10వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన కాట్రెల్‌ను నాన్ స్ట్రైకర్ ఎండ్‌లోనూ ఉంచుతూ.. పాల్ పరుగులు చేసే ప్రయత్నం చేశాడు. కానీ, అతని కృషికి తగిన ఫలితం లభించలేదు. మహ్మద్ షమీ వేసిన 44వ ఓవర్ మూడో బంతికి పాల్(46) క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఫలితంగా వెస్టిండీస్ 43.3 ఓవర్లలో 280 పరుగులు చేసి ఆలౌట్ కావడంతో భారత్ ఈ మ్యాచ్‌లో 107 పరుగుల తేడాతో విజయం సాధించి.. సిరీస్‌ను 1-1గా సమం చేసింది. మూడో వన్డే ఈ ఆదివారం (డిసెంబర్ 18)న కటక్ వేదికగా జరుగనుంది.

ఈ మ్యాచ్‌లో విజయం సాధించిన జట్టుకు సిరీస్ దక్కే అవకాశం ఉంది.

## ఘనంగా రాజశ్యామలా అమ్మవారి పీఠార్చన

- తిరుమల చేరుకున్న హిందూ ధర్మ ప్రచారయాత్ర
- ప్రత్యేక పూజలలో పాల్గొన్న పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి
- శ్రీశ్రీశ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి వారు



చిత్తూరు : కలియుగ వైకుంఠం తిరుపతి వేదికగా విశాఖ విశాఖ శ్రీ శారదాపీఠం ఆధ్వర్యంలో విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి వారి ఆశీస్సులతో హిందూ ధర్మ ప్రచార యాత్రను శారదా పీఠం ఉత్తరాధికారి శ్రీశ్రీశ్రీ స్వాత్మానందేంద్ర స్వామి వారు కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా బుధ, గురువారాలలో రాజశ్యామలా స్వరూప శారదా చంద్రమౌళీశ్వరులకు పీఠార్చనను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ మహత్కార్యంలో పాల్గొనేందుకు విశాఖ శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి వారు బుధవారం తిరుమలకు చేరుకున్నారు. తిరుమలకు చేరుకున్న విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి. అలిపిరి వద్ద స్వాగతం పలికిన పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి. స్వామీజీకి ఆలయ మర్యాదలు చేసిన టిటిడి జేఈవో ధర్మారెడ్డి, డాలర్ శేషాద్రి. మర్యాద పూర్వకంగా కలిసిన మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, కలెక్టరు భరత్ గుప్తా, టిటిడి బోర్డు మెంబర్లు నాదెండ్ల సుబ్బారావు, శేఖర్ రెడ్డి, విశాఖ శారదాపీఠం ట్రస్టీలు, హిందూ ధర్మ ప్రచార యాత్ర ఆంధ్రప్రదేశ్ సమన్వయకర్త గోసుల శివభారత్ రెడ్డి తదితరులు.

## ఏపి సెట్ ఫలితాలు విడుదలకు సిద్ధం

**ముగిసిన స్టీరింగ్, మోడరేషన్ కమిటీల భేటీ .. మెంబర్ సెక్రటరీ ఆచార్య కె.శ్రీనివా సరావు**

ఆంధ్రవిశ్వకళాపరిషత్ : రాష్ట్రస్థాయి అర్హత పరీక్ష ఏపీసెట్ 2019 పరీక్ష ఫలితాల విడుదలకు సిద్ధమయ్యాయి. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అధ్యక్షతన బుధవారం ఉదయం పరీక్ష ల నిర్వహణ, ఫలితాలను సిద్ధం చేయడం తదితర అంశాలపై స్టీరింగ్ కమిటీ, మోడరేషన్ కమిటీలు భేటీ అయ్యాయి. పరీక్షల నిర్వహణ నుంచి ఫలితాలు వరకు వివిధ అంశాలపై వీరు సుదీర్ఘంగా చర్చించారు. ఏయూ నిర్వహించిన పరీక్షలు, ఫలితాలపై కమిటి సభ్యులంతా సంతృప్తి వ్యక్తం చేశారు. ఫలితాల విడుదలకు ఆమోదముద్ర వేసారు. విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకంగా, పటిష్టంగా పరీక్షలు నిర్వహిస్తున్న విధానం పట్ల కమిటి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయ అధికారులను అభినందించారు. ప్రతీ సంవత్సరం పటీక్షలకు మరింత ధీటుగా నిర్వహిస్తున్నారని కితాబిచ్చారు. త్వరలో ఫలితాలు విడుదల చేయాలని సూచించారు. అనంతరం వర్సిటీ తరపున వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి యూజీసీ సంయుక్త కార్యదర్శి డాక్టర్ సురేంద్ర సింఘ్, యూజీసీ సభ్యులు, డాక్టర్ హరి సింఘ్ గౌరీ



విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆర్.పి తివారిలను సత్కరించారు. కార్యక్రమంలో ఏపి సెట్ మెంబర్ సెక్రటరీ ఆచార్య కె.శ్రీనివాస రావు, విక్రమసింహపురి వర్సిటీ వీసీ ఆచార్య ఆర్.సుదర్శన రావు, ఆదికవి నన్నయ వర్సిటీ వీసీ ఆచార్య పి.సురేష్ వర్మ, ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మార్గశిర మాసోత్సవాల సందర్భంగా ఆదిలక్ష్మీ అలంకారంలో కనకమహాలక్ష్మి

బురుజుపేట : ఉత్తరాంధ్ర ఇలవేల్పు, కోరిన కోర్కెలు నెరవేర్చే తల్లి కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న మార్గశిర మాసోత్సవ ములు సందర్భంగా శ్రీచక్ర నవవర్ణార్చన, లక్ష్మీ హోమం, వేదపారాయణ, మహావిద్యా పారాయణ నిర్వహిం చుట జరిగినది. నేటికీ అధిక సంఖ్యలో భక్తులు శ్రీ అమ్మవార్ని దర్శించుకున్నారు.



**అన్నధానం:**

ప్రతి రోజు నిర్వహించు అన్నప్రసాద వితరణలో భాగంగా బుధవారం 3,000 మంది భక్తులకు నిర్వహించుట జరిగినది. నేడు సుమారు 20,000 మంది భక్తులకు జె.ఎన్. చౌల్ట్రి, టౌన్ కొత్తరోడ్డు నందు ఉచిత అన్న వితరణ జరుగును. కావున భక్తులు శ్రీ అమ్మవారి అన్న ప్రసాదం స్వీకరించ వలసినదిగా కోరడమైనది.

**సాంస్కృతిక కార్యక్రమం:**

సాంస్కృతిక కార్యక్రమములలో భాగంగా బుధవారం నిర్వహించిన కాళ్ళ అప్పారావుచే బుర్రకథ భక్తులను ఏంతగానో అలరించినది. సాంస్కృతిక కార్యక్రమములో భాగంగా నేడు ఎస్. హేమ సాయి వారిచే కూచిపూడి నృత్యం ఏర్పాటు చేయడమైనది.

శ్రీ అమ్మవారి అష్టలక్ష్మీ అలంకారము

నగరంలో గల శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మార్గశిర మాసోత్సవ ములు సందర్భంగా బుధవారం అధిలక్ష్మి అలంకారంతో శ్రీ అమ్మవారు దర్శనమిచ్చారు. నేడు ధాన్యలక్ష్మి అలంకారములో శ్రీ అమ్మవారి దర్శనమిచ్చేదరు. దేవస్థానం వారు బస్సును నడుపుట జరుగుచున్నదని ఎన్.వి.ఎస్.ఎన్. మూర్తి, ఉపకమీషనర్ కార్యనిర్వాహణాధికారి, పై కార్యక్రమాలు అన్నియు ఎన్.వి.ఎస్.ఎన్. మూర్తి. నిర్వాహణాధికారులు వి. రాంబాబు, వి.బి.వి. రమణ మూర్తి, మరియు ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారులు వి. రాంబాబు, కార్యనిర్వాక ఇంజనీర్లు సిహెచ్.వి. రమణ, బి. రాంబాబు, సహాయ ఇంజనీర్లు కె.ఎస్.ఎన్. మూరి, డి.వి.ఎస్.ఆర్. రాజు మరియు ఇతర అధికారులు పర్యవేక్షించినట్లు ఆలయ అధికార వర్గాలు పేర్కొన్నాయి.

## దక్షిణ మండల పోటీలకు గీతం హ్యాండ్‌బాల్ జట్టు ఎంపిక

సాగర్‌నగర్ : కోలార్‌లోని బెంగుళూర్ నార్త్ యూనివర్సిటీలో డిసెంబర్ 21 నుంచి 25వ తేదీ వరకు జరగనున్న దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయాలు పురషుల హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొనే గీతం జట్టును ఎంపిక చేసినట్లు స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ కె.రామకృష్ణారావు తెలిపారు. జట్టు కెప్టెన్‌గా కె.మహ్మద్ యాసిన్ వ్యవహరిస్తారని ఆయన పేర్కొన్నారు.

**జట్టు సభ్యులు:**

కె.మహ్మద్ యాసిన్ (కెప్టెన్), అశ్వన్ కుమార్ సాహు, కె.మంజునాద్, అనురౌ మోదక్, దివ్యాన్సు, మహ్మద్ సాజిత్ హుస్సేన్, డి.నిఖిల్, ఎస్.షణ్ముఖ సాయి, జి.ద్రోణ చైతన్య రెడ్డి, హెచ్.అరవింద, నవీన్ వర్మ, వి.సుబ్రమణి జట్టు సభ్యులుగా వ్యవహరిస్తారని స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి తెలిపారు. జట్టు మేనేజర్‌గా డి.వంశీ కృష్ణ వ్యవహరిస్తారని వెల్లడించారు.

## విశాఖ డైరీ చేతిలో కీలు బొమ్మలు పాల రైతులు

- రీడింగ్ మెషీన్‌లో జరుగుతున్న మోసం
- రైతులు సొమ్ముతో వీలాసవంతమైన ఖర్చులు
- అడ్డగోలుగా పెరిగిన దాణా, పశువుల మదుపులు
- సీపీఎం నాయకులు

దేవరాపల్లి : విశాఖ డైరీ చేతిలో పాల రైతులు కీలు బొమ్మలుగా మారారని, వారి నమ్మకాన్ని ఆసరా చేసుకొని విలాసవంతమైన ఖర్చులు చేస్తూ, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని సీపీఎం పార్టీ నాయకులు ఆరోపించారు. స్థానిక మండల సిఐటియు కార్యాలయంలో బుధవారం విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు.



దేశంలో పేరుగాంచిన పాలసేకరణ డైరీల్లో అత్యంత కీలకమైన డైరీ మన విశాఖ డైరి. దీన్ని రైతుల ప్రయోజనం కొరకు 1964 సహాకారరంగంలో సొసైటిగా స్థాపించి రైతుల బాగస్వామ్యతో నడిపించారు, నిత్యం లాభాల బాటలో నడిచే డైరీని కొంతమంతమంది ధనదాహంతో 1995 కంపెనీ యాక్టులోని మార్పులు చేసి రైతులును మోసం చేసారన్నారు.

ప్రస్తుతం డైరీ ప్రకటించిన పాలధర 8 శాతం రీడింగ్ దాటితే 35 రూపాయలు, ఉత్తర ఆంధ్రలో, మన విశాఖ డైరీ పరిధిలో పది శాతం మందికి కూడ 8 పాయింట్లు రీడింగ్ దాటిలేదన్నారు. 90 శాతం మందికి 8 లోపే రీడింగ్ వస్తుంది. ఆ విదంగా వచ్చిన వారికి 20 నుండి 25 రూపాయలు దాటి ఎవరికి డబ్బులు రావటం లేదన్నారు. ఈకాలంలో పసువులు ధరలు, ఆవు, గేదెలు, ధరలు, దాణా ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. పెట్టుబడులు పెరిగిపోవటం పాలకు మద్దతు ధర లేకపోవడం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు అతివృష్టి, అనావృష్టి వచ్చిన పాడి పరిశ్రమ మీదనే అధారపడిన రైతులు నేడు సంక్షోభంలో పడుతున్నారు. గేదెకు ఇన్సూరెన్స్ కట్టి గేదెలు ప్రమాద వశాత్తు మరణిస్తె సగం డబ్బులు కూడా డైరి నుండీ గాని, ఇన్సూరెన్స్ కంపెనీలు నుండి ఇవ్వటం లేదు. ఆ విధంగా రైతు నష్టపోతున్నారు. పాలు రీడింగ్ మెషీన్లలో మోసం చేస్తున్నారు ,,రైతులకు ప్రమాద బీమా కట్టించు కుంటన్నారు ,ప్రమాదవశాత్తు చనిపోతేనే డబ్బులు ఎంతోకోంత ఇస్తూన్నారు. 60 సంవత్సరాలు దాటిన రైతు ఇన్నేళ్ళు కట్టిన డబ్బులు వృధా తప్ప రైతులకు చేల్లింపులు చేయటం లేదు ఈ డబ్బులును డైరీ దిగమింగుతోందని ఆరోపించారు.

రైతులు వత్తిడి మేరకు ప్రభుత్వం అన్ని సహకార సంఘాలు డైరిలు జనవరి నుండి ,లీటరు పాలుకు నాలుగు రూపాయలు పెంచాలని నిర్ణయం చేశారు. ప్రస్తుత ధరలు బట్టి కనీసం 10 రూపాయలు అయినా పెంచాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది. దాణా ఖర్చు సబ్బసీడి పై ఇవ్వాలని రీడింగ్ మెషీన్‌లో మోసాలు ఆరికట్టాలని ,పాలరైతులుపై ప్రభుత్వం చిత్త శుద్ధితో వ్యవహరించి ,1965 చట్టంలోకి డైరీని తీసుకురావాలని 1995 కంపెనీ చట్టంను రద్దు చేయాలని ,గేదేలకు పాల ఉత్పత్తిదారునికి పూర్తి స్థాయిలో ఇన్సూరెన్స్ ఇవ్వాలని దీనిపై అసెంబ్లీలో చర్చించి తీర్మానం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దేముడు , జె సన్నిబాబు తదితరులు పాల్గొన్నారు.

## గోపాలపట్నం చేపల బజారు నిర్మాణానికి స్థల పరిశీలన

**జివియంసి కమిషనర్ డా.జి.సృజన**



విశాఖపట్నం: చేపల వ్యాపారాలు బహిరంగ ప్రదేశాలలో జరుగుతున్నందున, వాహనాల రాకపోకలకు, పాదచారులకు అసౌకర్యం కలుగుతుందని జివియంసి కమిషనర్ డా.జి.సృజన అన్నారు. బుధవారం జోన్-6 గోపాల పట్నం రైతుబజారులో చేపల మార్కెట్టును నిర్మించటానికి ప్రతిపాదించిన స్థలాన్ని జివియంసి కమిషనర్, జాయింట్‌కలెక్టరు (ఎస్ ఎస్) పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గోపాలపట్నం రైతుబజార్‌లోగల ఖాళీ ప్రదేశంలో చేపల మార్కెట్టు నిర్మాణానికి ప్రతిపాదించిన వివరాలను అధికారులను కోరగా, గోపాల పట్నం పెట్రోలు బంకువద్ద బహిరంగ ప్రదేశంలో చేపల వ్యాపారం జరుగుతున్నందున అక్కడ వాహన రాకపోకలకు, పాదచారులకు, ప్రజలకు అసౌకర్యం కలుగుతున్నందున గోపాల పట్నం రైతుబజారు ఆవరణలో ఖాళీస్థలం ఉన్నందున ప్రజలకు వీలుకలిగేటట్లుగా 54 చేపల అంగడిలతో చుట్టూ కాంపౌండ్ గోడ కలిగిన అత్యాధునిక చేపల మార్కెట్టు నిర్మించడం వలన ప్రజలకు సౌకర్యంగా ఉండటమే కాకుండా మార్కెటే నిర్వహణ సులభతరం అవుతుందని సూపరింటెండింగ్ ఇంజనీరు శివప్రసాదరాజు కమిషనర్‌కు, జె.సి (ఎస్ ఎస్)కి వివరించారు. ఈ బజారులో చేపల మార్కెట్టు నిర్మించడం వలన చుట్టు ప్రక్కల నివాసితులకు ఇబ్బంది లేకుండా వీలుకలిగేటట్లు ప్రతిపాదనలు చేసి నివేదిక సమర్పించాలని ఫిషరిస్ డిపార్టుమెంటు జాయింటు డైరక్టర్ కమిషనర్ ఆదేశించారు.

అనంతరం జాయింటు కలెక్టరు ఎల్.శివశంకర్ మాట్లాడుతూ ఫిషింగ్ హార్బరులో నిర్మించిన చేపల మార్కెట్టు మాదిరిగా మరింత ఆధునికంగా నిర్మించుటకు, ఇనుపగ్రిల్స్‌తో కలిగిన రక్షణగోడను నిర్మిస్తే నిర్మాణ వ్యయం కుడా తగ్గుతుందని, ప్రజలకు మరింత సౌకర్యంతో కలిగిన నిర్మాణాల ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులకు సూచించారు.

ఈ స్థల పరిశీలనలో ఆరవ జోనల్ కమిషనర్ ఎస్ వెంకటరమణ, ఎఎంఓహెచ్ లక్ష్మితులసి, ఇఇలు, ఎస్ఎస్ కిశోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com